
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 12 సెప్టెంబర్ 2025 12 పేజీలు






## పండుగల సీజన్‌కు ముందు..
# వినియోగదారులకు శుభవార్త

- పలు ఉత్పత్తులపై జీఎస్టీ తగ్గింపు
- ఇకపై 5%, 18% స్లాబులు మాత్రమే...
- పాలు ఉత్పత్తులు, బిస్కెట్లు, డ్రైఫ్రూట్స్ చవక
- రైతులకు ఊరట..ఎరువులు, విత్తనాలపై పన్ను తగ్గింపు
- చిన్న కార్లు, 350cc లోపు బైక్‌లపై పన్ను తగ్గింపు
- పాన్ మసాలా, టొబాకో ఉత్పత్తులు, షుగర్ డ్రింక్స్ ఖరీదు

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి

పండుగల సీజన్ రాకముందే వినియోగదారులకు ఊరట లభించింది. వస్తువుల ధరలు పెరుగుతున్న తరుణంలో జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశం వినియోగదారులకు నిజమైన బహుమతిలా మారింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన సెప్టెంబర్ 3న న్యూ ఢిల్లీలో జరిగిన ఈ సమావేశంలో, ప్రజల రోజువారీ జీవితానికి దగ్గరగా ఉన్న ఆహార పదార్థాలు, డైలీ యూజ్ ప్రొడక్ట్స్, ఎరువులు, ఆరోగ్య రంగం, కన్స్యూమర్ గూడ్స్, ఆటో సెక్టార్ వంటి అనేక విభాగాలపై పన్ను తగ్గింపులకు ఆమోదం లభించింది. ఇప్పటి నుండి కేవలం 5%,18% స్లాబులు మాత్రమే ఉండనున్నా యి. ఈ నిర్ణయాలు సెప్టెంబర్ 22 నుండి అమల్లోకి రానున్నాయి. దీంతో పాలు ఉత్ప త్తులు, బిస్కెట్లు, డ్రైఫ్రూట్స్, కిరాణా వస్తువులు, ఫుట్‌వేర్, టెక్స్టైల్స్, ఎరువులు, మెడికల్ డివైజ్‌లు వంటి ఎన్నో ఉత్పత్తులు చవకగా లభించనున్నాయి. మరోవైపు, పాన్ మసాలా, గుట్కా, సిగరెట్లు, షుగర్ డ్రింక్స్, ఏరేటెడ్ వాటర్స్ వంటి సిన్ గూడ్స్ మాత్రం మరింత ఖరీదు కానున్నాయి. 2లో

### రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం..అభివృద్ధి పట్ల
# కట్టుబడి ఉంది

- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి



సూర్య కరీంనగర్ ప్రతినిధి / సైదాపూర్

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం-అభివృద్ధి పట్ల కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా, సైదాపూర్ మండలం వెంకేపల్లి పరిసర గ్రామాల్లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం పలు (మిగతా 2లో)

# విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి

- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాలశాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు
- మంథని మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించిన మంత్రి

సూర్య మంథని 2లో



## పండుగల సీజన్‌కు ముందు...

# వినియోగదారులకు శుభవార్త

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

జీఎస్టీ కౌన్సిల్ తీసుకున్న ఈ కీలక నిర్ణయాలు పండుగల సీజన్‌లో వినియోగదారులకు ఊరట నిస్తాయని, అలాగే ఆర్థిక రంగంలో సానుకూల ప్రభావం చూపుతాయని అధికారులు భావిస్తు న్నారు. ముఖ్యంగా, ఆహారం, ఆరోగ్యరంగం, వ్యవసాయం, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ రంగాల్లో ధరలు తగ్గడం వల్ల మధ్యతరగతి ప్రజలకు నేరుగా లాభం చేకూరనుంది.




**- ఆహారం & రోజువారీ వినియోగ ఉత్పత్తులు చవక**

జీఎస్టీ 2.0లో ఆహారం, డైలీ యూజ్ ప్రొడక్ట్స్‌పై పెద్ద ఉపశమనం లభించింది.

UHTమిల్క్‌పై పన్ను రద్దు (5% నుంచి నిల్)

కండెన్స్‌డ్ మిల్క్, వెన్న, నెయ్యి, పనీర్, చీజ్ - 12% నుంచి 5%

మాల్ట్, స్టార్చ్, పాస్తా, కార్న్‌ఫ్లేక్స్, బిస్కెట్లు, చాక్లెట్లు, కోకో ఉత్పత్తులు - 12-18% నుంచి 5%

డ్రై ఫ్రూట్స్ (బాదం, పిస్తా, జీడిపప్పు, ఖర్జూరం, హేజిల్‌నట్) - 12% నుంచి 5%

పంచదార, సిరప్స్, టాఫీలు, క్యాండీలు - 5%

వెజిటేబుల్ ఆయిల్స్, మాంసం, ఫిష్ ఉత్పత్తులు, సాసేజ్‌లు - 5%

నమకీన్, భుజియా, మిక్చర్ -18% నుంచి - 5%

**- వ్యవసాయం - ఎరువులపై ఉపశమనం**

ఎరువులు - 12%/18% నుంచి 5%

విత్తనాలు, పంట పోషక పదార్థాలు - 12% నుంచి 5%

**- ఆరోగ్య రంగానికి పెద్ద ఊరట**

లైఫ్‌సేవింగ్ డ్రగ్స్ - 12%/18% నుంచి 5% లేదా నిల్

ప్రధాన మెడికల్ డివైజ్‌లు - 5%/నిల్

**- కన్స్యూమర్ గూడ్స్ - వ్యక్తిగత సంరక్షణ**

ఎంట్రీ-లెవెల్ ఎలక్ట్రానిక్స్ - 28% నుంచి 18%

ఫుట్‌వేర్, టెక్స్టైల్స్ - 12% నుంచి 5%

స్టూడెంట్స్ - ఆఫీస్ యూజ్ పేపర్ - 12% నుంచి నిల్

హెయిర్ ఆయిల్, షాంపూ, టూత్‌పేస్ట్, డెంటల్ ఫ్లాస్ - 18% నుంచి 5%

**- ఆటో సెక్టార్‌లో కీలక మార్పులు**

చిన్న కార్లు - 28% నుంచి 18%

350cc లోపు బైక్స్ -18%

పెద్ద కార్లు, బిగ్ బైక్స్ - 40% (అదనపు cess లేదు)

కార్ పార్ట్స్ - 18%

ఎలక్ట్రిక్ వెహికల్స్ - 5% (మార్పు లేదు)

**- ఇతర రంగాలకు ఊరట**

పునరుత్పత్తి శక్తి పరికరాలు - 12% నుంచి 5%

నిర్మాణ మెటీరియల్స్ - 12% నుంచి 5%

క్రీడా వస్తువులు, బొమ్మలు - 12% నుంచి 5%

లెదర్, వుడ్, హ్యాండిక్రాఫ్ట్స్ -5%

**- ఏవి ఖరీదు పెరుగుతాయి?**

పాన్ మసాలా, గుట్కా, సిగరెట్లు, జర్దా, టొబాకో, బీడీలు - అధిక పన్ను యథాతథం (RSP ఆధారంగా)

షుగర్ డ్రింక్స్ , ఏరేటెడ్ వాటర్స్ - 28% నుంచి 40%

- మొత్తంగా కిరాణా వస్తువులు, ఎరువులు, ఫుట్‌వేర్, టెక్స్టైల్స్, బొమ్మలు, రిన్యూవబుల్ ఎనర్జీ పరికరాలు వంటి రోజువారీ జీవితానికి దగ్గరగా ఉన్న వస్తువులు చవకగా మారనున్నాయి. అయితే సిన్ గూడ్స్, షుగర్ డ్రింక్స్ మాత్రం మరింత ఖరీదు కానున్నాయి.

# విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి

**సూర్య మంథని**



మంథని ప్రాంతంలో విద్యారంగ అభివృద్ధికి సంపూర్ణ కృషి చేస్తామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం మంథని ప్రాంతంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి మంథని మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించారు. మంథని మున్సిపాలిటీలో 80 లక్షల రూపాయ లతో నిర్మించనున్న నూతన ట్రాన్స్ ఫార్మర్ రిపేర్ సెంటర్ కు మంత్రి శంకుస్థాపన చేశారు. పట్టణంలో ఎంపిపిఎస్ బాలికల పాఠశాల లో టీచ్ ఫర్ చేంజ్ (మంచు లక్ష్మి ఫౌండేషన్) ఆధ్వర్యంలో డిజిటల్ తరగతులను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పేదలకు నాణ్యమైన విద్య అందా లని స్వచ్ఛంద సంస్థ టీచ్ ఫర్ చేంజ్ ద్వారా సేవలు అందిస్తున్న మంచు లక్ష్మి, ఇతర ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్య, వైద్య రంగాలలో స్పష్టమైన మార్పు తీసుక ుని రావాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నా ు. మంథని నియోజకవర్గ పరిధిలో 6 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన టీచ్ ఫర్ చేంజ్ సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుతో పాటు పిల్లల వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో టీచ్ ఫర్ చేంజ్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. సమాజంలో మంచి జరగాలని నిస్వార్థంగా కృషి చేస్తున్న మంచు లక్ష్మికి అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులు ఏర్పటు చేస్తూ పిల్లలకు మెరుగైన బోధన అందించేందుకు సహకారం అందిస్తున్న టీచ్ ఫర్ చేంజ్ సంస్థ స్థాపకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యా యులు డిజిటల్ తరగతులను, మూడు సంవత్స రాల వరకు టీచ్ ఫర్ చేంజ్ సంస్థ అందించే కరికులం ను సద్వినియోగం చేసుకుంటూ పిల్లల్లో మంచి మార్పు తీసుకుని రావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, అవసరమైన పాఠశాలల్లో ప్రహరీ గోడ, అదనపు తరగతులు, టాయిలెట్స్ అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టామని అన్నారు. టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ప్రతినిధులు ప్రముఖ నటులు మంచు లక్ష్మి మాట్లాడుతూ, మంథనిలో 6 తరగతి గదులను డిజిటలైజ్ చేయడం జరిగిందని, ఉమ్మడి కరీంన గర్ జిల్లా పరిధిలో మొత్తం మా సంస్థ ద్వారా 51 తరగతి గదులలో డిజిటల్ సౌకర్యాలు కల్పించామని అన్నారు. అనంతరం మంత్రి తన క్యాంపు కార్యాలయంలో విద్యార్థు లకు పుస్త కాలు, బ్యాగ్స్ , మంథని రామగిరి కమాన్ పూర్ మండలంలో ఎంపికైన 205 లబ్ధి దారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రా లను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించుకోవాలని, ఈ కార్యక్ర మంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకన్న, ఆర్.డి.ఓ. సురేష్, సహకార సంఘ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం లోని ధర్మారంలో గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా తీగల వెంకటి గౌడ్, ప్రధాన కార్యదర్శి గా వెంగలి బుగ్గయ్య గౌడ్,ఉపాధ్యక్షులుగా పొన్నం పర్శరాములు గౌడ్,సంయుక్త కార్యదర్శులు గా తాళ్లపల్లి శ్రీకాంత్ గౌడ్,ఎదురుగట్ల మహేష్ గౌడ్ లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్షులు తీగల వెంకటి గౌడ్ మాట్లాడుతూ.. గౌడ సంఘం అభివృద్ధి కృషిచేస్తానని అన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం.. అభివృద్ధి పట్ల కట్టుబడి ఉంది

*(మొదటి పేజీ తరువాయి)*

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి ప్రారంభాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గ్రామాల్లో రోడ్లు, నాళాలు, అంగన్వాడీ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు తదితర అభివృద్ధి పనులు చేపడుతున్నామని, మహిళా సంఘాలకు తన తండ్రి పేరు మీద స్టీల్ బ్యాంకులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి స్టీల్ సామాగ్రిని వాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం-అభివృద్ధి పట్ల కట్టుబడి ఉందని, ఉచిత విద్యుత్, గ్యాస్, ఇళ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం వంటి పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. యూరియా సరఫరాపై కేంద్రానికి పలు మార్లు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఆకునూరులో కేజీబీవీ పాఠశాలలో రూ. 90 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న డార్మిటరీ హాల్, భవన మరమ్మతులు, మురికికాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదే గ్రామంలో రూ. 5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించి, మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంకులను పంపిణీ చేశారు. వేంకటేశ్వర్లపల్లిలో రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించారు. బూడిదపల్లిలో రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన ఓపెన్ జిమ్ ప్రారంభించగా, రూ. 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవనానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. అక్కడ కూడా మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంకులను పంపిణీ చేశారు. ఎక్లాస్‌పూర్‌లో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన కొత్త గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి, మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంకులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్ఎండిలో విధులు నిర్వహిస్తున్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు అశోక్, వ్యాయామ ఉపాధ్యాయులు బన్సీలాల్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న శుభ సందర్భంలో పలువురు ఇరువురిని శాలువా జ్ఞాపక సర్టిఫికెట్లతో అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్, డైట్ ప్రిన్సిపల్ శ్రీరామ్ కొండయ్య కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘం బాధ్యులు సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

**- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి**

**- ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి**

**సూర్య మల్లాపూర్**

మండల కేంద్రంలోని గిరిజన బాలికల మినీ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. సైన్స్ క్లాస్ కొనసాగుతున్న సమయంలో తరగతి గదిలోకి వెళ్ళిన కలెక్టర్ పాఠంలోని పేరాను విద్యార్థితో చదివించి మేధాశక్తిని పరిశీలించారు. పాఠశాల పరిస రాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, విద్యార్థుల ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ ప్రియాంక ను సూచించారు. వంటశాలను పరిశీలించి మెనూ ప్రకారం నాణ్యత ప్రమాణా లు పాటిస్తూ భోజనం పెట్టాలన్నారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా సమయ పాలన పాటించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నా రు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారి రాజు కుమార్, మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్, తహశీల్దార్ రమేష్, ఎంపిడివో శశికుమార్ రెడ్డి పాల్గొన్నారు.





నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల



# వేములవాడ అర్బన్‌లోని కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య, వేములవాడ**

విద్యార్థులకు ప్రస్తుత ఆధునిక ఏఐ టూల్స్ పై శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ అర్బన్ మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) లో గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని వంటగది, స్టోర్ రూము, విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉంచిన ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థులకు ప్రతి రోజు అందిస్తున్న భోజన, స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలు చుట్టూ అపరిశుభ్రత, రహదారి,



విద్యాలయం భవనానికి ప్రహరీ లేనట్లు గమనించారు. విద్యాలయం ఆవరణను శుభ్రంగా చేయాలని వేములవాడ మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. రోడ్డు, ప్రహరీ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలోని 7వ తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులకు మ్యాథ్స్, సోషల్, సైన్స్ ఎకనామిక్స్ కంప్యూటర్స్ పాఠాలను బోధించారు. ఇంటర్ విద్యార్థులకు కంప్యూటర్స్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని



ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. విద్యార్థులను ఉదయం బ్రేక్ ఫాస్ట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు తరగతి గదికి వచ్చే ముందు పాఠాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకుని వచ్చి విద్యార్థులకు సరిగ్గా విద్యాబోధన చేయాలని ఆదేశించారు.

## గ్రూప్ 1 పోస్టుల్లో అవినీతిపై విచారణ జరపాలి

**- బీఆర్ఎస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి**

**సూర్య, వేములవాడ**



ఇటీవల హైకోర్టు గ్రూప్ 1 ఫలితాల్ని రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పు వేల మంది నిరుద్యోగులకు తీరని నష్టం కలిగించిందని బీఆర్ఎస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి అన్నారు. రాత్రనక పగలనక కష్టపడి చదివి, మంచి ఉద్యోగం సాధించాలనే తపన నీరు గారి పోయిందని, బేషరతుగా హైకోర్టు ఆదేశాలను పాటించి, గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు మళ్ళీ నిర్వహించాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పెద్ద లాయర్లతో సుప్రీంకోర్టుకు వెళ్తే విద్యార్థుల గొంతు కోసినోళ్ళు అవుతారని, కాంగ్రెస్ ప్రభుత్వం తప్పును ఒప్పుకోని పరీక్షను రద్దు చేయాలన్నారు.గ్రూప్ 1 పోస్టుల్లో ఇంత అవినీతి జరిగిందంటే దాని వెనుక ఎవరున్నారో పూర్తి స్థాయిలో విచారణ జరిపి బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి...

**- స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్**

**సూర్య, గంభీరావుపేట**




గతంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి రేవోజు సదానందం లు పేర్కొన్నారు. గురువారం మండలంలోని అన్ని పాఠశాలలో సభ్యత్వం స్వీకరించారు. అనంతరం మండల శాఖ ను ఎన్నుకున్నారు. మండల ఎస్టీయూ అధ్యక్షుడిగా రాజు ప్రధాన కార్యదర్శిగా నరేష్ కుమార్ కోశాధికారిగా రేఖలను ఎన్నుకున్నారు. నూతన మండల శాఖను అభినందించి ఉపాధ్యాయ విద్యా సమస్యలపై ముందుండి పోరాడాలని సూచించారు. ప్రభుత్వం వెంటనే ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేసి అన్ని విభాగాల్లో ఎంఈఓ డిప్యూటీ ఈవో జూనియర్ లెక్చరర్స్ ప్రమోషన్ కల్పించాలని కోరారు. అన్ని జిల్లాలలో ఇప్పటికే పెండింగ్ నిధులు విడుదల చేశారని, సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఉద్యోగ ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్ జారీ చేసి సీసీఎల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 2023 లో ఇవ్వాల్సిన పిఆర్సి ఇంతవరకు ఇవ్వలేదని మరో పిఆర్సి గడవు సమీపించేలా ఉందని తక్షణమే ప్రభుత్వం పిఆర్సి నివేదిక ఉత్తర్వులు తెప్పించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## కొనసాగుతున్న ఎత్తిపోత

**- అన్నపూర్ణలో 3.09 టిఎంసిలు**

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామ సమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్‌లోకి 2 పంపుల ద్వారా నీటి ఎత్తిపోత కొనగుతుంది. 3.5 టిఎంసిల సామర్థ్యంగల రిజర్వాయర్‌లో 3.09 టిఎంసి నీరు చేరుకుంది.మిడ్ మానేరు నుండీ 6400 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయగా,11 వ ప్యాకేజిలోని రంగనాయక రిజర్వాయర్‌కు 6600ల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.ఇన్ ఫ్లో తగ్గడంతో గత నాలుగు రోజుల నుండీ నీరు తగ్గుతున్నట్లు అధికారులు తెలిపారు.

## బీడీ కార్మికుల శ్రమకు తగ్గ వేతనాలు అందించాలి

**- కడారి రాములు**

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని బివై నగర్ బీడీ కంపెనీనీ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు సందర్శించారు.అక్కడ బీడీ కార్మికుల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ...బీడీ కార్మికులకు విడిఏ ప్రకారం పెరిగినటువంటి వేతనాలు టేకేదారులు కార్మికులకు అందివ్వడం లేదని,తంబాకు,ఆకు కోతలతో పాటు 10 వేల బీడీకి 600 బీడీ ని కట్ చేస్తున్నారని,కార్మికులకు పెరిగినటువంటి వేతనం 263 రూపాయలు ఇవ్వకుండా,240 రూపాయలు మాత్రమే ఇస్తూ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. పీఎఫ్ కంపెనీలు కట్ చేసినప్పటికి మళ్ళీ టేకేదారులు వసూలు చేస్తున్నారని,కార్మికులు శ్రమకు తగ్గ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కంపెనీలు కుర్కురేలు, ఇతర సామాన్లు అంటగడుతున్నారని ఇది మానాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీడీ సంఘం జిల్లా అధ్యక్షురాలు కె.వి అనసూర్య, సుంకనపెల్లి శాంత,ఎంజాల లక్ష్మి,కొండ ఈశ్వరి,కర్రే రాజవ్వ, జడల రూప,ఈడుపు వరలక్ష్మి,మంగళ వారం ఈశ్వరి,దూస గీత,ఎల్లం, యశోద, వావిలాల పద్మ,కట్ల లత,కుసుమ సునీతా,సిరిసిల్ల స్రవంతి, ఊసకోయిల లక్ష్మి,కోడం ప్రమీల,బూర సమ్మవ్వ, దూస లక్ష్మి,దేవక్క తదితర బీడీ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ విధానంపై అవగాహన

**సూర్య, వేములవాడ**



శాత్రాజపల్లి గ్రామంలో కూరగాయల శ్రీనివాస్ రైతు యొక్క వ్యవసాయ క్షేత్రంలో ప్రకృతి వ్యవసాయ విధానం పై న అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయంలో వాడే అగ్ని అస్త్రం, బ్రహ్మాస్త్రం, నీమస్త్రం, దశ పర్ణిక కషాయం, ఘన జీరామృతం, ద్రవ జీవామృతం వంటి వివిధ రాకలైన పోషక, పురుగు మందుల పదార్థాలను ఆవు మూత్రం, ఆవు పెడ తో తయారు చేశారు.వీటి వలన భూమిలో పోషక పదార్థాలు, భూ సారం పెరిగి ఆరోగ్యకరమైన పంటలు పండిస్తున్నారు.వీరి చేనులో పసుపు, పత్తి, వరి, పండ్లు, కూరగాయలు పండిస్తూ ఆదర్శంగా వ్యవసాయం చేస్తున్నాడు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు రామారావు (జిల్లా కార్యాలయం) వ్యవసాయ అధికారి కవిత (జిల్లా కార్యాలయం), మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజు, పకృతి వ్యవసాయ ప్రచారక కార్యకర్త శ్రీకాంత్ (జమ్మికుంట నుండి), కూరగాయల శ్రీనివాస్ (రైతు), క్లస్టర్ రిసోర్స్ పర్సన్ (రాజన్న జిల్లాలోని వివిధ మండలాల మహిళ సంఘ ప్రతినిధులు) పాల్గొన్నారు.

## బోయినపల్లి కేజీబీవీనీ తనిఖీ చేసిన అధికారులు

**సూర్య, బోయినపల్లి**



బోయినపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను గురువారం టాస్క్ ఫోర్స్ అధికారి విజయలక్ష్మి తనిఖీ చేశారు..ఈ సందర్భంగా సెక్టోరియల్ అధికారి పద్మజ,ఎంఈఓ శ్రావణ్ కుమార్‌లతో కలిసి విద్యాలయంలోని వంటగది స్టోర్ రూమ్ విద్యార్థులకు వడ్డించెందుకు సిద్ధంగా ఉంచిన ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థులకు ప్రతిరోజు అందిస్తున్న భోజన స్టాకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాల శుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. బుధవారం ఏసీబీ అధికారులు తనిఖీలు చేసిన కారణంగా వారు సూచించిన ఫిర్యాదులను దృష్టిలో పెట్టుకొని గురువారం సంబంధిత ఇంచార్జి ఎస్ఓను విచా



రించి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించడం జరిగిందన్నారు.

## పెద్ద లింగాపుర్‌లో పిడుగు పాటుకు పాడిగేదె మృతి

**సూర్య,ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో పయ్యావుల రామకృష్ణ అనే రైతుకు చెందిన పాడి గేదె పిడుగు పాటుకు మృతి చెందింది. గురువారం రైతు పాడి గేదెను వ్యవసాయ బావి వద్ద కట్టివేసి రాగా,మధ్యాహ్నం కురిసిన వర్షంలో పిడుగుపాటుకు మృతి చెందినట్లు, దీంతో దాదాపు 50 వేలకు పైగా నష్టపోయినట్లు రైతు విలపిస్తూ తెలిపారు.నష్ట పోయిన రైతును ప్రభుత్వం అదుకోవాలని గ్రామస్థులు కోరారు.

## చౌక ధరల దుకాణంను ఎస్సీలకు కేటాయించాలి

**- తహశీల్దార్‌ను కలిసి వినతి పత్రం అందజేత**

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలోని రెండవ రేషన్ షాప్ చౌక ధరల దుకాణంను కేవలం ఎస్సీలకు మాత్రమే కేటాయించాలని గురువారం గర్జనపల్లి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ మాట్లాడుతూ.. వీర్నపల్లి మండలం వ్యాప్తంగా ఏ ఒక్క షాపు కూడా ఎస్సీలకు కేటాయించలేదు అని అన్నారు. ఎస్సీ జనాభా అధికంగా ఉన్న గర్జనపల్లిలో చౌక ధరల దుకాణం(రేషన్ షాప్) ను ఎస్సీలకు మాత్రమే కేటాయించాలని సంఘం సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్, ఉపాధ్యక్షులు గజ్జెల రెడ్డి, ప్రధాన కార్యదర్శి దావ పోచయ్య, సభ్యులు దోమకొండ భూమరాజు, గజ్జెల భూమరాజు, లింగంపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శర వేగంగా కొనసాగుతున్న పాఠశాల పనులు

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు గురు వారం మధ్యాహ్నం పరిశీలించారు. గత వారం రోజుల క్రితం పాఠశాల తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి వసతులపై ఆరా తీశారు. గతంలో నిర్మాణం చేసి అసంపూర్తిగా ఉన్న తరగతి గదులను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా పనికి సంబంధించిన ఇటుకలు, సిమెంటు, ఇసుక అన్ని రకాల సామాగ్రిని పాఠశాలకు తరలించి శరవేగంతో పూర్తిస్థాయిలో ఉపయోగపడేటట్టు పాఠశాల నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారు. అంతే కాకుండా పాఠశాలలో నీటి కొరత ఉందని 1.5 బోర్ మెటార్ తక్షణం పాఠశాలకు అందించి పిల్లలకు తాగునీటిని అందించారు. ఈ తనిఖీల్లో ఎల్లారెడ్డిపేట తహసిల్దార్ సుజాత, ఏం సి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేర బేగం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మాజీ ఉపసర్పంచ్ సిరిపురం మహేందర్ ఉన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

శుక్రవారం 12 సెప్టెంబర్ 2025




# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లాలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పెంచాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ ఆడిటరియంలో జిల్లాలోని నియోజకవర్గం ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఏఈ, డిఈలు మండల స్పెషల్ అధికారులు, క్లస్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలి అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం నిర్మించుకునే ప్రతి ఇంటికి 100% సబ్సిడీ క్రింద ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల కొరకై ఇసుక ఇసుక లభిస్తుందని జగిత్యాల ప్రాంతంలో కొత్తగా ఇసుక బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని లబ్ధిదారులకు తెలియజేయాలనీ కోరారు. ఇటుక కంకర బేస్మెంట్ పై ధరల నియంత్రణ ఇండ్లు లబ్ధిదారులకు ధరలు అనుగుణంగా ఉండేలా అధికారులను కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెనుకబడి ఉన్నట్లయితే వేగవంతం పెంచాలని అధికారులకు ఆదేశించారు. మండల అధికారులతో మున్సిపల్ అధికారులు నియోజకవర్గం ప్రత్యేక అధికారులు మండల క్లస్టర్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఇచ్చిన గడువులోపు వారికి కేటాయించిన టార్గెట్లను సకాలంలో పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. దశలవారీగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుంది తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఎటువంటి అవం తరాలకు తావు లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, జగిత్యాల, కోరుట్ల, మెట్టుపల్లి ఆర్డీవోలు, మధుసూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీని వాస్, డిపివో మదన్మోహన్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టండి

## - బీ.ఆర్.ఎస్ పార్టీ దమ్మేంటో చూపిస్తాం

**సూర్య మేడిపల్లి / భీమారం**



భీమారం మండల కేంద్రంలో కేంద్రంలో గురువారం రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమావేశంలో స్థానికబీ ఆర్ఎస్పార్టీ మండల ప్రెసిడెంట్ క్యాతం సత్తిరెడ్డి మాట్లాడారు. వేములవాడ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మడ లక్ష్మీనరసింహారావుపై కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడిన అనవసరపు మాటలు సరికాదని అన్నారు. చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ ద్వారా నియోజకవర్గానికి అలుపెరుగని సేవలు అందించారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను ఎన్నిసార్లు మోసం చేస్తారు, దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టి చూడండి బీఆర్ఎస్ పార్టీ ప్రజాబలం ఏమిటో చూపిస్తామని అన్నారు. మా బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం నాయకులు లక్ష్మీనరసింహారావు మీడియా సమావేశంలో మండలంలోని సమస్యలపై మాట్లాడితే స్పందించకుండా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అవగాహన లోపంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మా బలం బలగం చూపిస్తామని సవాలు విసిరారు. మోత్కురావుపేట్ చందుర్తి రోడ్డు పనులు ఎందుకు ప్రారంభం కావడం లేదు అని ప్రశ్నిస్తే సరియైన సమాధానం ఇవ్వకుండా మా నాయకుడు ప్రజల్లో ఉంటాడని ప్రతిరోజు నియోజకవర్గంలో తిరుగుతాడని స్థానిక నాయకులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కలికోట సూరమ్మ ప్రాజెక్టు పూర్తి కావాలంటే సుమారు 18 వేల ఎకరాల భూ సేకరణ జరగాలి, సుమారు 450 కోట్ల రూపాయలు అవసరమని మా నాయకుడు ప్రశ్నిస్తే 10 కోట్లు తెచ్చి కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తాం అని చెప్పడం ఏ విధంగా సాధ్యమన్నారు. యూరియా విషయంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. శిలాఫలకాలు వేసి కొబ్బరికాయలు కొట్టడం ఫోటోలు దిగడం కాదు, పనులు చేసి చూపాలని అన్నారు. కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులు వేగవంతం చేసి రైతు పంటలకు నిరంధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అజిత్ రావు, మకిలి దాసు, ఆదిరెడ్డి, గాజుల చారి, నాంచారి రాజేందర్, నెల్లుట్ల ప్రభాకర్, దేశవేని కృష్ణ కృష్ణ, చెక్కపల్లి రఘు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సంఘాలకూ గుర్తింపునివ్వాలి

## - టీపెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్

**సూర్య జగిత్యాల అర్బన్**




రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలపై చర్చించడానికి పెన్షనర్ల సంఘాలకూ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో పాల్గొనడానికి గుర్తింపునివ్వాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ప్రభుత్వంను కోరారు. గురువారం ఆయన జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ 2014లో రద్దు చేసిన అప్పటి బి.ఆర్.ఎస్.ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలకు గుర్తింపు నివ్వడంతో పాటు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, అసోసియేట్ అధ్యక్షుడు బొల్లం విజయ్, ఉపాధ్యక్షులు వెలముల ప్రకాష్ రావు, దిండిగాల విఠల్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఎం.డి.యాకూబ్, సత్యనారాయణ, సయ్యద్ యూసుఫ్, ఎం.డి.ఇక్బాల్, విజయలక్ష్మి, కరుణ తదితరులు పాల్గొన్నారు.

# దీన్ దయాల్ యోజన సెంటర్లో విద్యార్థులకు అవగాహన

**సూర్య జగిత్యాల టౌన్**

మిషన్ శక్తి - సంకల్ప్ (హబ్ ఫర్ ఎంపవర్మెంట్), స్త్రీ, శిశు, వికలాంగులు & సీనియర్ సిటిజన్స్ శాఖ ఆధ్వర్యంలో 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా, ఉన్నత విద్య వృత్తి శిక్షణ నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా దీన్ దయాల్ యోజన సెంటర్లో విద్యార్థులకు గురూవారమ్ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హౌ టు టేక్ రైట్ డెసిషన్స్ ఒకేషనల్ ట్రైనింగ్ గురించి సుకన్య సమృద్ధి యోజన, ప్రధానమంత్రి కౌశల్ యోజన, మహిళా సాధికారత, హెల్ప్ లైన్ నెంబర్స్, అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్ర బృందం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న, గౌతమి విద్యార్థినిలు పాల్గొనడం జరిగింది.



# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణ 25వ వార్డు, తిప్పన్న పెట్కి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 50వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ లబ్ధిదారులకు అందజేశారు. గురువారం జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యాలయం కార్యక్రమంలో ఎమ్మెల్యే చెక్కులను బాధితులకు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరుముల్ల పవన్, జుంబర్తి శంకర్, జుంబర్తి రాజకుమార్, కూతురు రాజేష్, అంకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

**సూర్య సారంగపూర్**



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచే విధంగా కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి, జగిత్యాల నియోజకవర్గం ప్రత్యేక అధికారి మదన్మోహన్ కార్యదర్శులు ఆదేశించారు. గురువారం సారంగాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. పనుల పురోగతి వివరాలను పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో చౌడారపు గంగాధర్, ఎంపీఓ సర్వ శ్రేష్ట, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**సూర్య పెగడపల్లి**



కోతిని తప్పించబోయి వాహనం అదుపుతప్పి పడిన ప్రమాదంలో ఐకెపి (సెర్ప్) రవికుమార్ మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం మండలంలోని రామాపూర్ గ్రామానికి చెందిన రవికుమార్ ఐకెపి( సెర్ఫ్) సీసీగా పనిచేస్తున్నాడు. విధుల్లో భాగంగా గురువారం నందగిరి గ్రామానికి వెళుతుండగా, అతడి ద్విచక్ర వాహనానికి కోతి అడ్డు రావడంతో కోతిని తప్పించబోయి వాహనం అధువు తప్పి కింద పడి గాయాలయ్యాయి. చికిత్స కోసం అతడిని కరీంనగర్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. రవికుమార్ మృతి పట్ల సెర్ఫ్ సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

# సియుఈటి పరీక్షా ఫలితాల్లో మహిళా గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**









తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళా శాల జగిత్యాలలో చదివినటువంటి విద్యార్థినిలు సీయూఈటి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. వివిధ విశ్వవిద్యాలయంలో సీట్లు సాధించారు. జి.శ్వేత ఐఐటి నీట్ వరంగల్, ప్రత్యుష ఎంఎస్సి కెమిస్ట్రీ హైదరా బాద్ సెంట్రల్ యూని వర్సిటీ, శ్రవంతి ఎం ఏ తెలుగు- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, సి హెచ్ ఇందు ఎం ఏ ఎడ్యుకేషన్ - బనారస్ యూనివర్సిటీ, దీప్తి నాయక్ కెమిస్ట్రీ-గుజరాత్ సెంట్రల్ యూనివర్సిటీ, ప్రవళిక- కెమిస్ట్రీ- గుజరాత్ సెంట్రల్ యూనివర్సిటీ. విద్యార్థుల ప్రతిభకు కళాశాల ప్రిన్సిపాల్ గునుక శ్రీలత అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థినులను అభినందించారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

శుక్రవారం 12 సెప్టెంబర్ 2025




### వృత్తి శిక్షణల ద్వారా

# స్వయం ఉపాధి, మెరుగైన ఉద్యోగాలు

**- సింగరేణి జిఎం డి. లలిత్ కుమార్**

**సూర్య-గోదావరిఖని**

విద్యార్థులు, యువత వృత్తి కోర్సులకు సంబంధించిన నిర్దిష్ట రంగాల్లో నైపుణ్యాలు సాధించి, స్వయం ఉపాధి, మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని సింగరేణి కాలరీస్ రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ అన్నారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సామాజిక భాధ్యత, స్వయం ఉపాధి కల్పనలో భాగంగా నిరుద్యోగ యువతకు, మహిళలకు వివిధ వృత్తి కోర్సులో కోర్సుల్లో శిక్షణ ఇవ్వడం జరిగింది. టైలరింగ్, మగ్గం వర్క్స్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సుల్లో పాల్గొన్న వారికి గురువారం ఇక్కడి ఆర్.సి.ఓ.ఏ క్లబ్‌లో



ఖాధీ గ్రామోద్యోగ మహా విద్యాలయ వారు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిఎం లలిత్ కుమార్‌తో పాటు, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులు, జ్యూట్ బ్యాగుల తయారీ వంటి శిక్షణలు తీసుకొని సొంతంగా వ్యాపారాలు చేసుకోవచ్చని అన్నారు. ప్రస్తుత సమాజానికి అనుగుణంగా చదువుతో పాటు ప్రతి ఒక్కరు వృత్తి శిక్షణలు నేర్చుకొని ప్రావీణ్యం సాధించి స్వంతంగా యూనిట్స్ నెలకొల్పుకొని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి,సేవా కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ హన్మంతరావు, లేడీస్ క్లబ్ సెక్రటరీ శిరీష, ఖాధీ గ్రామోద్యోగ మహా విద్యా లయ కో-ఆర్డినేటర్ డి.శివకుమార్, సేవ సమితి కో-ఆర్డినేటర్ మేడి తిరుపతి తోపాటు సేవా సమితి సభ్యులు అధిక సంఖ్యలో అభ్యర్థులు పాల్గొన్నారు.

# రాజీయే రాజ మార్గం...

**- జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**సూర్య-గోదావరిఖని**

రాజీయే రాజమార్గమని, ఏ సమస్యనైనా రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చని కక్షలు, కార్పణ్యాలతో ఏమీ సాధించలేమని వాస్తవ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం ఒక ప్రకటనలు తెలిపారు. ఈ నెల 13న శనివారం రోజున జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం



రాజ మార్గమని, చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని చెప్పారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్‌లు, పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని ఆదేశించారు. జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సీపీ సూచించారు.

# సిఅండ్ఎండి కోసం... మొక్కలు... ఎదురుచూపులు

**- 3 హెక్టర్‌ల భూమి చదును - సుమారు నాలుగు వేల మొక్కలు నాటడానికి ప్రణాళిక**

**సూర్య, సెంటినరీ కాలనీ**

దేశంలోనే అతిపెద్ద గని ఆవరణలో మొక్కలు నాటడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. గని ఆవరణలో 3 హెక్టర్ ల భూమిని చదును చేశారు. ఇందులో సుమారు నాలుగు వేల మొక్కలు నాటడానికి నిర్ణయించారు. గని ప్రాజెక్టు కార్యాలయం ఎదురుగా ఉన్న మూడు హెక్టార్ల భూమిని చదును చేశారు. స్వాగత





రహదారి వద్ద ఏఎల్‌పి బోర్డు తయారు చేశారు. ఈ ప్రాంతంలో గడ్డి పెంచి సుందరవనంగా పెంచారు. 500 ఫుడ్ బేరింగ్ మొక్కలు, 500 వృక్షజాతి మొక్కలు, 500 మొక్కలు, 500 పూల మొక్కలు, బొటానికల్ తదితర మొక్కలు పెంచాలని గుంతలు తవ్వారు. రోడ్ల పక్కన అవెన్యూ ప్లాంటేషన్ కింద 2 వేల మొక్కలు నాటాలని నిర్ణయించారు. గత వర్షాకాలం నేనావత్ బలరాం నాయక్, ఇతర ఉన్నతాధికారులు వస్తారని ఎదురు చూస్తున్నారు. ద ట్రీమెన్ ఆఫ్ తెలంగాణ గా పేరొందిన సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ తనదైన ఇప్పటికే 20వేలకు పైగా మొక్కలు దాటి సింగరేణి లో రికార్డు సృష్టించారు. ఇక్కడ కూడా భారీగా మొక్కలు నాటుతారని భావిస్తున్న అధికారులు ఆయన కోసం వేచి చూస్తున్నారు. ఈ వారంలో సి అండ్ ఎండి నేనావత్ బలరాం నాయక్ చేతుల మీదుగా మొక్కలు నాటుతామని జీఎం కొలిపాక నాగేశ్వరరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కోడేం జనార్ధన్‌లు తెలిపారు.

## వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

**- పెద్దపల్లి ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ తెలిపారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు విడుతల వారిగా ఇండ్ల స్థలాల సాధనే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. స్థానిక రిక్రియేషన్ క్లబ్‌లో గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఎన్నికల నామినేషన్‌లు, ఉపసంహరణలు జరగా, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గుడ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కొల్లూరి గోపాల్, ఉపాధ్యక్షులుగా బెజ్జంకి నరేష్, తిర్రి తిరుపతి గౌడ్, కోశాధికారిగా ఆరెళ్ళి మల్లేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా జంగిలి రాజు యాదవ్, సహాయ కార్యదర్శులుగా అర్కూట మల్లేష్ యాదవ్, కత్తెర్ల తిరుపతి యాదవ్, అనకట్ల ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా మర్రి సతీష్ రెడ్డి, తిర్రి శంకర్, సంకె రాజు , నాగిశెట్టి శ్రీనివాస్, కొయ్యడ తిరుపతి, సాబీర్ పాషా,, తిర్రి సుధాకర్ గౌడ్, మాచర్ల వంశీక్రిష్ణ, నగునూరి శ్రీనివాస్, తూర్పాటి శ్రీనివాస్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఎర్రోజు వేణుగోపాల్, సహాయ అధికారులు బందెల రాజశేఖర్, తంగళ్ళపల్లి మధుసూధన్ వెల్లడించారు. ఈ మేరకు నూతన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## మాదిగ శక్తి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జండా కూడలి వద్ద గల కాన్షీరాం విగ్రహం వద్ద లైట్ టవర్ ఏర్పాటు చేయించాలని మాదిగ శక్తి వ్యవస్థాపకుడు బొంకూరి సురేందర్ సన్నీ, జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి రవి గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే విజయరమణరావుకు వినతిపత్రం అందజేశారు. సర్వే నంబర్ 1072లో జాంబవ చక్రవర్తి నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు అనుమతులను ఇప్పించాలని శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావును కోరారు. అలాగే వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. త్వరలోనే అనుమతులు పొంది జాంబవ చక్రవర్తి నిలువెత్తు విగ్రహం ఏర్పాటు చేస్తామని సన్నీ, రవి తెలిపారు.

## కెనాల్‌లో పిచ్చి మొక్కలు, చెత్తను తొలగింపు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని పెద్దకల్వల గ్రామానికి అనుకోని ఉన్న కెనాల్ కాలువలో పిచ్చి మొక్కలు ఎపుగా పెరుగడంతో పాటు, చెత్త చేదారం ఉండటంతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు తొలగింపు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నిశాంత్ రావు కెనాల్‌లో పేరుకుపోయిన చెత్త చేదారం, ముళ్ల పోదలను జెసిబి సహాయంతో శుభ్రం చేయించారు.

## మోడీ సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశంలో బీజేపీ సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య తెలిపారు. పెద్దపల్లిలో బుధవారం రాత్రి బీజేపీ జిల్లా కార్యాలయంలో సేవా పక్వాడ కన్వీనర్లు, కో కన్వీనర్లతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ కొమురయ్య మాట్లాడారు. ప్రధాని మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని, బిజెపి ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా పక్వాడ కార్యక్రమం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. 15 రోజులపాటు జరిగే సేవ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలు, రక్తదానం, ఆరోగ్య శిబిరాలు, మేధావుల సదస్సులు, మోడీ జీవితంపై ప్రదర్శనలు, క్రీడా పోటీలు, చిత్రలేఖనం పోటీలు, సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వామ్యం అయ్యేలా చూడాలని దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి, కందుల సంధ్యారాణి, కన్వీనర్లు, కో కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కొమురయ్యను నాయకులు ఘనంగా సత్కరించారు.

## ఆదర్శ, కస్తూర్బా పాఠశాలల్లో బాలల పరిరక్షణపై అవగాహన సదస్సు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆదర్శ పాఠశాల, కస్తూర్బా పాఠశాల ల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ పెద్దపల్లి-మహిళ సాధికారిక కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో ప్రొటెక్షన్ ఆఫీసర్(IC) నిర్మల మాట్లాడుతూ ఆడపిల్లల సంరక్షణ,లింగ నిర్ధారణ, బాలల హక్కుల చట్టాలు, బేటి బచావో బేటి పడావో ముఖ్య ఉద్దేశం, పోక్సో యాక్ట్,బాల్య వివాహాలు అరికట్టాలని,చైల్డ్ హెల్ప్ లైన్,సైబర్ నేరాలు, మారకద్రవ్యాలు,అత్యవసర సమయంలో అవసరమయ్యే హెల్ప్ లైన్ నెంబర్‌లపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ రమాదేవి, కేసు వర్కర్ కల్పన, కౌన్సిలర్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన విజయోత్సవ సభ నిర్వహించడం అభినందనీయం

**-పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



గుండారం గ్రామ రిజర్వాయర్ లో గణేష్ నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించడం తో పాటు విజయోత్సవ సభ నిర్వహించడం అభినందనీయమని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఆదివరాహస్వామి క్షేత్రం లోని కళ్యాణ మండపంలో గురువారం గణేష్ నిమజ్జనోత్సవ విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రుల ముగింపు సందర్భంగా నిర్వహించే గణేష్ నిమజ్జనోత్సవం కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా నిర్వహించడం చాలా బాధ్యతగా కూడుకున్న వ్యవహారమన్నారు. తాను కరీంనగర్ లో జిల్లా పంచాయతీ అధికారిగా కొనసాగినప్పుడు గణేష్ నిమజ్జనోత్సవాన్ని ఉదయం 10:00 గంటలకు ప్రారంభమైతే మరుసటి రోజు ఉదయం 10:00 గంటల వరకు ఉండాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఇక్కడ కూడా గుండారం రిజర్వాయర్ వద్ద గణేష్ నిమజ్జనోత్సవం రోజు మొదలుకొని మూడు గంటల వరకు నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. గణేష్ నిమజ్జన ఉత్సవానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించడంతోపాటు రెవెన్యూ, పంచాయతీ అధికారులతో పాటు వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది వివిధ శాఖల అధికారులు సిబ్బంది కలిసి ప్రశాంత వాతావరణంలో నిమజ్జనోత్సవ నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. అలాగే గణేష్ నిమజ్జనోత్సవ కార్యక్రమంలో సేవలందించిన వారి సేవలను గుర్తించి వారిని అభినందించడం కోసం ప్రత్యేకంగా విద్యుత్ సభ నిర్వహించి వారికి శాలువాలు తప్పి సన్మానం చేయడంతో పాటు జ్ఞాపికలను అందించి వారి సేవను గుర్తించడం మంచి శుభ కార్యక్రమమని కొనియాడారు. ఇక్కడి గుండారం రిజర్వాయర్ వద్ద సేవలందించిన అధికారులు సిబ్బందికి ఎల్లకాలం గుర్తిండిపోయే ఒక మధుర జ్ఞాపకంగా ఈ అభినందన సభలో వారికి జరిగిన సత్కారం చిరకాలం వారి మనసుల్లో గుర్తుండిపోతుందన్నారు. ఈ గణేష్ నిమజ్జనోత్సవ కార్యక్రమంలో గుండారం గ్రామ ప్రజల పాత్ర ప్రత్యేకమని కొనియాడారు. అలాగే పలువురు వక్తలు మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పాలు పంచుకున్న వారందరికీ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నెల రాజు, సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, తహసీల్దార్ ముస్త్యాల వాసంతి, ఎంపీడీవో గంగాల లలిత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ శంకర్, గుండారం మాజీ సర్పంచులు ఆకుల ఓదెలు, ఆకుల గట్టయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత తేనెటీగల పెంపకం శిక్షణను సద్వినియోగం చేసుకోండి

**-ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**





సింగరేణి రామగుండం-3 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత తేనెటీగల పెంపకం శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. సింగరేణి సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) క్రింద ప్రభావిత, పరిసర ప్రాంతాల మహిళలకు తేనెటీగల పెంపకం పై శిక్షణ తరగతులను గురువారం సెంటినరీ కాలనీ లోని సిఎస్ సిఒఎ క్లబ్ నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ తరగతులను ప్రారంభించారు. సింగరేణి సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) క్రింద తేనెటీగల పెంపకం పై మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్, అగర్తల, వెస్ట్ త్రిపుర రాష్ట్రం వారి ద్వారా ఏడు రోజులు ఉచిత శిక్షణతో పాటు సంబంధిత పరికరాలను అందించడం జరుగుతుంది. ఇందులో పన్నూరు, రత్నాపూర్, కల్వచర్ల, బేగంపేట్, నవాబ్ పేట్, నాగేపల్లి, ఆదివారం పేట, లద్నాపూర్ గ్రామాలకు చెందిన సుమారు 100 మంది మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ సందర్భంగా జిఎం నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం నాయక్ ఆదేశాల మేరకు, సింగరేణి యాజమాన్యం సిఎస్ఆర్ లో భాగంగా కల్పిస్తున్న ఈ ఉచిత తేనెటీగల పెంపకం ఆసక్తితో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకొని మహిళలు స్వయం ఉపాధి పొందా లని, శిక్షణ అనంతరం తేనెటీగల పెంపకానికి సంబంధించిన పరికరాలను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా రూరల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కలందిని, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, బెల్లం శ్రీనివాస్, అధికారుల సంఘం అధ్యక్షుడు సిహెచ్.వెంకట రమణ, ఎస్వోటు జిఎం ఎం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం, శిక్షకుడు అమన్ తో పాటు డిఆర్డీవో కార్యాలయ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## రుణమాఫీ అర్హులం సార్....జరా మాకు మాఫీ చేయించండి

**-కోడూరి కి వినతి పత్రం అందించిన రైతులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**




రుణమాఫీ అర్హులం సార్....జరా మాకు మాఫీ చేయించండని రైతులు గురువారం కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (కెడిసిసిబి) కార్యాలయంలో చైర్మన్ కోడూరి రవీందర్ రావు కి వినతిపత్రం అందించారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని సెంటినరీ కాలనీ సహకార కేంద్ర బ్యాంకు లో తమ రుణ మాఫీ వచ్చిన ఇవ్వకుండా వెనుకకు పంపారని వారు ఆయనకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణ మాఫీ పథకం కింద తాము అర్హులమని, కానీ బ్యాంకు అధికారుల తప్పిదం వల్ల వలన లబ్ధి దక్కడం లేదని, వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు బక్కతట్ల కుమార్, టి.అశోక్, టి.కొమురయ్య, ఏం.శంకరయ్య, టి.శంకర్, జి.శ్రీనివాస్, కే.పోశన్న, బి.మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కను రక్షించుదాం... అవి మనల్ని రక్షిస్తాయి

**-డిపిఓ వీర బుచ్చయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



మొక్కను రక్షించుదాం... అవి మనల్ని రక్షిస్తాయని డిపిఓ వీర బుచ్చయ్య అన్నారు. గురువారం కమాన్ పూర్ మండల కేంద్రంలో వన మహోత్సవంలో నాటిన మొక్కలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని పూర్తిగా రక్షించాలని, వాటి చుట్టూ కంచెలు ఏర్పాటు చేసి వాటిని కాపాడాలని అన్నారు. ముఖ్యంగా మొక్కలు వాడిపోకుండా ఎప్పటికప్పుడు నీరు పోయాలని అన్నారు. ప్రభుత్వం మొక్కలు నాటేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తోందని పేర్కొన్నారు. మొక్కలు నాటడం వల్ల అవి చెట్లు గా మారితే కాలుష్యం నివారించిన వారమవుతామని స్పష్టం చేశారు. ఆయన వెంట ఉపాధి హామీ ఏపీవో మాదాసు లావణ్య, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మల్యాల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని ఒడ్డెలింగాపూర్ గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా నాగుల మహేష్ గౌడ్,ఉపాధ్యక్షుడిగా అనుపురం కిషోర్ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా బండారి రమేష్ గౌడ్,క్యాషియర్గా బండారి సాయిరాజ్ గౌడ్,కార్యదర్శులుగా లక్ష్మినారాయణ,నాగుల రమేష్ గౌడ్ లను ఏగ్రీవంగా ఎన్నుకున్నారు.

## బావిలో దూకి యువతి ఆత్మహత్య

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామంలో గురువారం విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన బాలే లక్ష్మణ్ పద్మ దంపతుల కుమార్తె దివ్య (26) బావిలో దూకి బలవన్మరణానికి పాల్పడింది. బహిర్భూమికి వెళ్తున్నట్టు ఇంట్లో చెప్పి వెళ్లిన దివ్య తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతుక్కుంటూ వెళ్లారు. ఈ క్రమంలో వ్యవసాయ బావిలో దూకిన దివ్యను బయటికి తీసి హుటాహుటిన ఆసుపత్రికి తరలించే క్రమంలో పరిస్థితి విషమించి మార్గమధ్యలో మృతి చెందింది. కాగా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న దివ్య మానసికంగా కృంగిపోయి ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. దివ్య తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అర్హులైనా నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**- బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్**

**సూర్య సారంగపూర్**



తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన నివాస ముండడానికి ఇల్లు లేని ప్రతి ఒక్క నిరుపేదకి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలనీ బిఆర్ ఎస్ పార్టీ మండల మాజి ప్రధాన కార్యదర్శి కొండ ప్రభాకర్ అన్నారు. సారంగాపూర్ మండలంలోని అర్పపెల్లి గ్రామంలో అర్హులైన వారు చాలామంది ఉన్నా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అర్హులను విస్మరించి అనర్హులకు ఇండ్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని ఆరోపించారు. అధికారులు విచారణ జరిపి ఇల్లు లేని ప్రతినిరు పేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను కోరారు. లేనిపక్షంలో అర్హులైన నిరుపేదలతో నిరసన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా అన్నారు.

## ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలి

**-డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. మందమర్రి ఏరియాలో డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు పర్యటించారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ నలజాల రాధాకృష్ణ తో కలిసి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో అధికారులతో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం కే.కే ఓసీపీ, పిఓబి ప్లాంటును సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులకు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపొందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేసినప్పుడే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి మార్గం సులువుతుందని అన్నారు. వర్షాకాలంలో ఉత్పత్తికి విఘాతం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. అంతే కాకుండా కే.కే ఓ.సీ లో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పి.ఓ.బి ప్లాంట్ పనుల యొక్క వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి తగు సూచనలు, సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం విజయప్రసాద్, కె.కె.ఓ.సి.పి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్, గని మేనేజర్ రామరాజు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ రవి, ఏరియా సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## వార్డు అధికారుల బదిలీలతో

# కుంటు పడనున్న మున్సిపాలిటి పాలన

**సూర్య, హుజురాబాద్**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల సర్వేలను, ఇంటి, ఆస్తి పన్నులను వసూలు చేసే వార్డు అధికారులను ప్రభుత్వం వారి మాతృ సంస్థలకు బదిలీ చేయడంతో మున్సిపాలిటీలలో పరిపాలన కుంటుపడే పరిస్థితి నెలకొంది. గతంలో రెవెన్యూ శాఖలో ఉన్న విఆర్ఏ లను ప్రభుత్వం రద్దు చేయడంతో వారిని వివిధ శాఖల్లో సర్దుబాటు చేశారు. ఇందులో భాగంగా పలువురు విఆర్ఏ లను మున్సిపల్ శాఖ కు బదిలీ చేయగా వారు వార్డు అధికారులుగా మున్సిపాలిటీల్లో విధులు నిర్వర్తించారు. కాగా నూతన ప్రభుత్వం తిరిగి విఆర్ఏ ల వ్యవస్థను రూపొందించడంతో గత ప్రభుత్వం వివిధ శాఖలకు సర్దుబాటు చేసిన అధికారులను తిరిగి మాతృ శాఖకు రావాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో హుజురాబాద్ మున్సిపాలిటీలో 20 మంది, జమ్మికుంట మున్సిపాలిటీలో 23 మంది మాతృ శాఖకు బదిలీ అవుతున్నారు. మున్సిపాలిటీలో తక్కువ మంది సిబ్బంది ఉండడంతో వార్డు అధికారులుగా విఆర్ఏలను




సర్దుబాటు చేయడంతో మున్సిపాలిటీలలో పనులు వేగవంతంగా జరిగాయి. ప్రభుత్వం నూతన పథకాలు ప్రవేశపెట్టినప్పుడు వాటి సర్వేలను వార్డు అధికారులు వేగంగా సర్వేలు నిర్వహించి ప్రభుత్వానికి నివేదికలు అందించే వారు. కాగా మాతృ శాఖకు బదిలీ కావాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో హుజురాబాద్ మున్సిపాలిటి నుండి 20 మంది వార్డు అధికారులు వారి వారి మాతృ ప్రాంతాలకు వెళ్లడానికి మున్సిపాలిటీ నుండి విడుదల అయ్యారు. హుజురాబాద్ మున్సిపాలిటీలో 30 వార్డులు ఉండగా వార్డుకు ఒక వార్డ్ ఆఫీసర్ చొప్పున పనిచేసే వారు. దీంతో పనులన్నీ వేగవంతంగా జరిగేవి. ప్రభుత్వ నిర్ణయంతో మాతృ శాఖకు 20 మంది వెళ్తుండడంతో మున్సిపాలిటీలో పని చేసే ఉద్యోగుల మీద అధిక భారం పడే అవకాశం ఉంది. ప్రస్తుతం హుజురాబాద్ మున్సిపాలిటీలో మున్సిపల్ శాఖకు చెందిన పది మంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. 30 వార్డులలో ఒక్కొక్క వార్డుకు ఒక్కరు ఉండడం వల్ల సులభమైన పనులు ప్రస్తుతం మూడు వార్డులకు ఒక వార్డ్ ఆఫీసర్ చొప్పున కేటాయించాల్సి వస్తుంది. దీంతో వార్డు అధికారులుగా పని చేసే ఉద్యోగులకు పని భారం పెరగడం జరుగుతుంది. సర్వేలు, రిపోర్టులు, ఆస్తి, ఇంటి పన్ను వసూలు కార్యక్రమాలు వీరు చేయాల్సి వస్తుండడంతో కొంత ఆలస్యం అయ్యే అవకాశం కనబడుతుంది. కాగా మున్సిపాలిటీలలో పని వేగవంతం కావాలంటే కొరతగా ఉన్న వార్డు అధికారుల స్థానంలో ఒప్పంద ప్రాతిపదికన కొంత మందిని నియమించుకునే అవకాశం ప్రభుత్వం ఇస్తే మున్సిపాలిటీలో పాలన గాడిలో పడే అవకాశం ఉంటుంది. లేకపోతే మున్సిపల్ వ్యవహారం అంతా చెత్త చెత్తగానే ఉండే అవకాశం ఉంటుంది. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచించి కాంట్రాక్టు పద్ధతిలో కొంత మందిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న వ్యక్తుల అరెస్టు

**సూర్య, వీణవంక**



అక్రమంగా మట్టిని తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసిన సంఘటన కేశవపట్నం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం... గొల్లపల్లి గ్రామానికి చెందిన చిన్నవేణి శ్రీను, సోమారం గ్రామానికి చెందిన కొనమళ్ళ మనోజ్ అనే వ్యక్తులు గురు వారం ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా జెసిబి, ట్రాక్టర్ ద్వారా మట్టి రవాణా చేస్తుండగా కొత్తగట్టు శివారులో పోలీసులు పట్టుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరుగుతుందని కేశవపట్నం పోలీస్ స్టేషన్ ఎస్ఐ తెలిపారు.

## దేశ వ్యతిరేక శక్తుల కుట్రలకు లొంగని మోదీ సర్కార్

**- బొంతల కళ్యాణ్ చంద్ర**

**సూర్య కరీంనగర్**



ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం గత 11 ఏళ్లుగా స్థిరంగా ముందుకు సాగుతోందని, దేశ వ్యతిరేక శక్తుల కుట్రలు, కుతంత్రాలు విఫలమయ్యాయని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. గురు వారం కరీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ, పొరుగు దేశాలు శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్ అంతర్గత కలహాలు, విదేశీ కుట్రలకు బలై ప్రభుత్వాలను కోల్పోయినా, భారతదేశంలో మోదీ సర్కార్‌ను ప్రజల అండ మద్దతుతో ఎవరూ కదిలించలేకపోయారని పేర్కొన్నారు. సిఏఏ, రైతు నిరసన, అగ్నివీర్, వక్స్ సవరణ, ఆపరేషన్ సిందూర్ వంటి అంశాలపై ప్రతిపక్షాలు చేసిన రాద్ధాంతం కూడా ప్రజల మద్దతుతో మోదీ ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కొందని తెలిపారు. దేశం కోసం మోదీ ప్రభుత్వం ఆచితూచి, బలమైన నిర్ణయాలు తీసుకుంటోందని, ప్రజలు ఎల్లప్పుడూ అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

## పిచ్చికుక్క దాడిలో పలువురికి తీవ్ర గాయాలు

**- ఎనిమిది పశువులకు కరిచిన వైనం**

**సూర్య రామడుగు**



రాముడు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో గురు వారం ఉదయం ఓ పిచ్చికుక్క గ్రామస్తులపై దాడి చేసి 8 మందిని కరిచి తీవ్ర గాయాల పాలు చేసింది. గ్రామంలోని మరో ఎనిమిది పశువులను కూడా కరిచి తీవ్రంగా గాయపరిచినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో గతంలో కూడా పిచ్చికుక్క దాడిలో పలువురు గ్రామస్తులు తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలయ్యారు. మళ్లీ గురువారం పిచ్చికుక్క గ్రామంలో వీధుల్లో తిరుగుతూ హల్చల్ చేసింది. గాయాలు పాలు చేసిన పిచ్చికుక్కను గ్రామస్తులు చంపి పడేశారు. దీంతో గ్రామస్తులు భయంతో వనికి పోతూ బెంబేలెత్తిపోయారు. ఇలా వరుస సంఘటనలు జరుగుతున్న గ్రామ కార్యదర్శి పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు మండిపడుతున్నారు. మరి ఇప్పటికైనా గ్రామంలో పిచ్చి కుక్కలు నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బోర్‌వెల్‌కు సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కనపర్తి గ్రామంలోని ఎల్లమ్మ గుడి నందు కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తమ ఎంపి లాండ్స్ నిధుల నుండి కనపర్తి ఎల్లమ్మనందు బోర్ వెల్ మంజూరు చేయించారు. ఈ సందర్భంగా గురువారం మోటార్ ఫిట్ చేసి నడిపించడంతో కృతజ్ఞత పూర్వకంగా మండల బిజెపి నాయకులు, కనపర్తి గ్రామ బిజెపి నాయకులు, దేవస్థానం కమిటి వారు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్, కనపర్తి గ్రామ బూత్ అధ్యక్షులు చేతి వెంకటేశ్వర్లు, అల్లపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పత్తి శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శులు బంగారు అభిలాష, కొయ్యడ శ్రీనివాస్, పర్లపల్లి అనిష్, మండల నాయకులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, పత్తి కొండల్ రెడ్డి, చిట్టిరెడ్డి కొండల్ రెడ్డి, బంగారు సారయ్య, చేతి యాదగిరి, పంజాల అనిల్, బుడుతుల ప్రకాష్, పర్లపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ బూత్‌లో జెండా ఎగురవేయాలి...

**- సేవా పక్వాడ్ జిల్లా కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి**

**సూర్య తిమ్మాపూర్**

సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతీ బూత్ లో జాతీయ జెండా ను ఎగురవేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, సేవా పక్వాడ్ జిల్లా కన్వీనర్ ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి ఆధ్వర్యంలో గురువారం మండల కార్యశాల ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ సేవా పక్వాడ్ సెప్టెంబర్ 17 న నిర్వహించే కార్యక్రమాల విషయం పార్టీ సూచనలను తప్పకుండా పాటించాలని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలపై ప్రచారం చేయాలని పేర్కొన్నారు. సేవా పక్వాడ్ కార్యక్రమాల పరంగా రక్తదానాలు, చిత్రలేఖన పోటీలు



నిర్వహించే విదంగా కార్యకర్తలు రూపకల్పన చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల కన్వీనర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, కో కన్వీనర్ ఎర్రోజు లక్ష్మణ్, కార్యకర్తలు బుర్ర శ్రీనివాస్ గౌడ్,జంగ సునీల్ రెడ్డి,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,కామెర వెంకటేష్,మేకల అనిల్,తమ్మనివేణి మహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి బాణసంచా దుకాణాల దరఖాస్తుల గడువు 24వ తేదీ వరకు

**- కమిషనర్ గౌష్ ఆలం**

**సూర్య కరీంనగర్**



దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలిక బాణసంచా దుకాణాల ఏర్పాటు కోసం వ్యాపారులు ఈనెల 24వ తేదీలోగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌష్ ఆలం ఐపీఎస్ తెలిపారు.ఆధార్, పదో తరగతి మెమో, రూ.600 చలాన్‌తో పాటు ఐదు సెట్‌ల జిరాక్స్ కాపీలను జతచేయాలని సూచించారు. 24 తర్వాత దరఖాస్తులు స్వీకరించబడవని స్పష్టం చేశారు. భద్రతా నియమాలను పాటించని లేదా అనధికార ప్రదేశాల్లో బాణసంచా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పారమిత హెరిటేజ్ విద్యార్థుల వ్యర్థాల అవగాహన కార్యక్రమం

**సూర్య కరీంనగర్**




కొత్తపల్లి మండలం ఆసిఫ్‌నగర్ గ్రామం బావుపేట్‌లో పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సహాయక క్షేత్రాధికారి శ్రీనాథ్, గ్రామస్తులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థులు జి.అదితి, ఎస్.సాన్విక, మీహా ముబారక్, వి.అమోగ్ సాయి, ఎస్.జయకృష్ణ ప్రజలకు వ్యర్థాల తగ్గింపు, పునర్వినియోగం, రీసైక్లింగ్, వర్గీకరణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు, డైరెక్టర్ హనుమంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు రవీంద్ర పాత్రో, భవాని విద్యార్థుల చొరవను అభినందించారు.

## కరీంనగర్ రూరల్ అదనపు పోలీస్ కమిషనర్‌కు మున్నూరు కాపు విద్యావంతుల వేదిక శుభాకాంక్షలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రూరల్ అదనపు పోలీస్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన విజయ్‌కుమార్‌ను మున్నూరు కాపు విద్యావంతుల వేదిక అధ్యక్షుడు కొత్త అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పసుల రవికుమార్ కలసి అభినందనలు తెలిపారు. గతంలో ట్రాఫిక్ ఎసిపిగా విశిష్టమైన సేవలు అందించిన విజయ్‌కుమార్ ప్రస్తుతం కరీం నగర్ రూరల్‌లో బాధ్యతలు చేపట్టడం సంతోషకరమని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అందుకోవాలని వారు శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణా పట్టివేత

**సూర్య కరీంనగర్ (కేశవపట్నం)**



కేశవపట్నం గ్రామానికి చెందిన జుల సాయి అనే వ్యక్తి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా కేశవపట్నం పోలీసులు పట్టుకున్నారు.అక్రమ ఇసుక రవాణాపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

## షాపుల్లో సేల్స్ టాక్స్ అధికారుల తనిఖీలు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని పలు షాపుల్లో సేల్స్ టాక్స్ అధికారులు గురువారం తనిఖీలు చేశారు. అనుమతి లేకుండా కిరాణా షాపులు నిర్వహిస్తూ బిల్లులు లేకుండా జీరో పద్ధతిలో కొనుగోలు అమ్మకాలు చేస్తున్నారన్న ఫిర్యాదుల మేరకు సేల్స్ టాక్స్ అధికారులు తనిఖీలు చేశారు. పట్టణంలోని గణేష్ ఫ్యాన్సీ స్టోర్ లక్ష్మి వెంకటరమణ ట్రేడర్స్ షాపుల్లో ఏ సి టి ఓ యాదయ్య సిటీ ఓ బిక్షపతి తనిఖీలు చేశారు. షాపుల్లో ఉన్న రిజిస్టర్లను బిల్లులను పరిశీలించారు ఫిజికల్‌గా ఉన్న స్టాక్ వివరాలను నమోదు చేసుకున్నారు. ఖరీదు బిల్లులు అమ్మకపు బిల్లులు పరిశీలించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్టు వారు తెలిపారు.

# ప్రజలు కోరుకున్న పనులకు శ్రీకారం

## - రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలో పలు కుల సంఘాలకు మంజూరు పత్రాలు అంద జేసి, పలు కమ్యూనిటీ నిర్మాణాలకు విప్ ఆది శ్రీనివాస్ భూమి పూజ చేశా రు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలు కోరుకున్న పనులు చేస్తున్నాం అన్నారు. గురువారం వేములవాడ పట్టణంలో 15 వార్డు లాలనగర్ బాలానగర్, తిప్పాపూర్‌లో పలు కుల సంఘ భవనాల నిర్మాణనికి స్పెషల్ డేవలెప్మెంట్ ఫండ్స్ నుండి మంజూరు కాబడిన ప్రొసీడింగ్ పత్రాలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు. బాలానగర్ లో నూతన ట్రాన్స్ఫార్మర్స్ ప్రారంభించి,రెడ్డి కమ్యూనిటి హాల్‌తో పాటు పలు కమ్యూనిటి హాల్ నిర్మాణనికి భూమి పూజ నిర్వహించారు.వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతినిత్యం అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా ముందుకు పోతుందని అందులో భాగంగా స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నుండి పలు కుల, మహిళా సంఘం భవనాల నిర్మాణానికి నిధులు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.కొందరు కాళేశ్వరం




లేకుంటే నీళ్లు లేవని ఫ్లెక్సీలు కడుతున్నారని,కానీ వాళ్ళు పెట్టాల్సింది ఎల్లంపల్లి ప్రాజెక్టు లేకుంటే నీరు లేవని ఫ్లెక్సీలు పెట్టాలన్నారు. ఈ సంవత్సరం కాలేశ్వరం లోని మేడిగడ్డ వద్ద అసలు నీరే ఆపలేదని, అన్నారం సుందిళ్ల వద్ద బొంగలు పడి చుక్క నీరు నిలవలేదని తెలిపారు.నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారులు సమగ్ర విచారణ జరిపి నీరు నిలిస్తే ప్రమాదమని రిపోర్ట్ ఇచ్చారని,నీళ్లు ఆపడం వల్ల కింద గల 40 గ్రామాలకు ఇబ్బంది తలెత్తుతుందని అధికారులు తెలిపారని స్పష్టం చేశారు.ప్రాజెక్టులో చుక్క నీరు ఆపకున్న కొందరు రాజకీయ పబ్బం పబ్బం గడుపుకునేదుకు, రైతులను తప్పుదోవ పట్టించడానికి ఫ్లెక్సీలు కడుతున్నారని విమర్శించారు. ఆనాడు వైస్ రాజశేఖర్ రెడ్డి కట్టిన ఎల్లంపల్లి,కాంగ్రెస్ పార్టీ కట్టిన శ్రీరాం సాగర్ ప్రోజెక్ట ద్వారా నీళ్లు వస్తున్నాయని తెలిపారు.కుంగిపోయిన మేడిగడ్డ, ఇసుక దిబ్బలో కింది నుండి వెళ్తున్న అన్నారం సుందిళ్ల ఫోటోలను గ్రామాల్లో కట్టండి అని సూచించారు. పి సి గోస్ కమిషన్ విచారణ చేపట్టి కాలేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని చెప్పారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో కాలేశ్వరం ప్రాజెక్టుపై చర్చించి సిబిఐ ఎంక్వైరీ వేస్తామని ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. మిడ్ మానేరు,ఎల్ఎండికి, ఎల్లంపల్లి నుండి వరద కాలువకు ఎస్సారెస్పీ నుండి నీళ్లు వస్తున్నాయని స్పష్టం చేశారు. వేములవాడ పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా కుల సంఘ భవనాలకు నిధులు ఎవ్వరు ఇవ్వలేదని విప్ అన్నారు..ఎన్నికల ముందు మాట ఇచ్చిన ట్లుగా పట్టణంలో 43 కుల సంఘ భవనాలకు 2 కోట్ల 58 లక్షల నిధులు ఇవ్వడం జరిగింద న్నారు.. కుల సంఘాలు కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయడం ద్వారా ప్రజలకు అనేక రకాలుగా ఉపయోగం ఉంటుందన్నారు.

# వంతెన నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్

## - మూటపెల్లి వంతెన మరమ్మత్తు పనులు ప్రారంభం

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని మూటపెల్లి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూలిపోయిన వంతెనలు, ప్రజలు పడుతున్న ఇబ్బందులు గూర్చి ఈ నెల 5న “సూర్య” దిన పత్రిక లో “అధికారులు ఆదుకుంటారా,అవకాశం కల్పిస్తారా” ,ఏళ్ల నుండి ఇదే బాధలు చూస్తు న్నారు. వెళ్తున్నారు,సమస్య పరిష్కారం లేదు,పైసా నిధులు లేవు.వంతెన కూలిపోయి ప్రజల అవస్థలు,వర్షాకాలం వచ్చిందంటే రాకపోకలు బందు” అనే శీర్షికన వార్తా కథనం ప్రచురిత మైంది.కాగా ఇట్టి కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కల్వర్టుల మరమ్మత్తుల నిమిత్తం రూ.5 లక్షలు నిధులు కేటాయించి, పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు.రాయికల్ మండలంలోని మూటపెల్లి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామానికి ఇరు వైపుల ఉన్న కల్వర్టులు వరదలకు కూలిపోవడంతో గ్రామం నుండి ఇతర గ్రామాలకు రవాణా సౌకర్యం నిలిచిపోయింది ముఖ్యంగా గ్రామం నుండి ఇతర మండలానికి, గోదావరి వైపుకు వెళ్ళే తాళ్ల ఒర్రె వంతెన పూర్తిగా తెగిపోయి ప్రజలకు ఇబ్బంది కలగడంతో ఇట్టి సమస్యను “సూర్య” దినపత్రి కలో ప్రచురితం చేసి అధికారుల దృష్టికి తీసుకెళ్లింది.దీంతో రోడ్డు మరమ్మత్తు పనులను స్థానిక నాయకులు గురువారం ప్రారంభం చేశారు.ఈ పనులకు సహకరించిన ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ కి,”సూర్య” దిన పత్రికకు,ప్రజా ప్రతినిధులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.వంతెన యొక్క శాశ్వత పరిష్కారం



సూర్య ఎఫెక్ట్

కొరకు తాళ్ల ఒర్రె హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులను మంజూరు చేసే విధంగా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి, నాయకులు మండ రమేష్, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్,లక్ష్మణ్,నారాయణ,రమణ, లింగారెడ్డి, రాజారెడ్డి, రాజకుమార్, రాజేందర్, దేవయ్య, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన బద్ధం ఎల్లారెడ్డి

## - సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

**సూర్య. ఇల్లంతకుంట.**

నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు, వ్యతిరేకం గా, ఫ్యూడల్ ప్రభువుల అణచివేత, దోపిడీలకు వ్యతిరేకంగా జరిపిన తెలంగాణ సాయుధ పోరా టం చేసిన కమ్యూనిస్టు పార్టీ, బద్దం ఎల్లారెడ్డి అని సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యులు చాడవెం కటరెడ్డి అన్నారు. గురువారం మండలం లోని గాలిపల్లి ముద్దుబిడ్డ, పోరాటాల పురిటిగడ్డ కు ఇల్లంతకుంట టూ గాలిపల్లి వరకు సిపిఐ పార్టీ నాయకులు, సభ్యులు బైక్ ర్యాలీ చేపట్టగా సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.తెలంగాణ సాయిధ రైతాంగ పోరాట వారోత్సవాలు 11నుండి 17 వరకు కొనసాగుతాయి. గాలిపెల్లిలో కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి స్థూపాలకు,ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలోని విగ్రహా అవరణలో



ఏర్పాటు చేసిన సమావేశం మంద అనిల్ కుమార్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జాతీయ కార్య వర్గ సభ్యుడు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి మాట్లాడు తూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, మాతృ భాష కోసం, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి, మట్టి మనుషులు చేసిన తిరుబాటు ధిక్కార స్వరం. “బాంచన్ దొర కాల్మొక్త” అన్న వెట్టి మనిషి “దొర ఏందిరో నీ దొరతనం ఏందిరో” అంటూ బందూకులు పట్టిన కమ్యూని స్టుల పోరాటమన్నారు. మహ్మద్ రఫీ ఉస్మానియా యూనివర్శిటీలో నిజాంకు వ్యతిరేకంగాజాతీయ జెండాను ఆవిష్కరణ చేశారన్నారు. నిజాం వ్యతిరేకపోరాటంలో అగ్రగామిగానున్న అల్లా ఉద్దీన్‌ని నిజాం మూకలు చంపివేయడం జరిగిందని తెలిపారు.సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన ముగ్గురు రణసేనా నులలో మఖ్దూం మొహియొద్దీన్ ప్రఖ్యాత కవి విప్లవకారులు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్, కార్యవర్గ సభ్యులు గుంటి వేణు, కేవీ అనుసూర్య, కడారీ రాములు, మీసం లక్ష్మణ్, మంద అనిల్ ,మండల కార్యదర్శి తిపిరెడ్డి తిరుపతి రెడ్డి మరియు జిల్లా నాయకులు సావనపల్లి మల్లేశం,భూమిరెడ్డి, పెండల అధిత్య, బండారి చందు మరియు రైతులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ ను సన్మానించిన కరీంనగర్ పోలీస్ కమీషనర్

**సూర్య కరీంనగర్**

గత ఆదివారం కరీంనగర్ లో ఓ మహిళ ఆటోలో మరచిపోయిన నాలుగు తులాల బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగ్ ను తిరిగి ఇచ్చి నిజాయితీ చాటుకున్న తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కనకం రాజేందర్ (40) ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ కరీంన గర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ అభినందించి, సన్మానించారు. వేములవాడ నుండి కరీంనగర్ కు వచ్చిన ఒక మహిళ గీతాభవన్ వద్ద ఆటో దిగి ఆసుపత్రికి బయలుదేరిన క్రమంలో తన బ్యాగ్ ను ఆటోలో మరిచిపోయింది. బ్యాగ్ ను గమనించిన ఆటో డ్రైవర్ రాజేందర్ వెంటనే ఆమెను దింపిన స్థలానికి తిరిగి వెళ్లి బ్యాగ్ ను అప్పగించారు. బ్యాగ్ లో నాలుగు తులాల బంగారు ఆభరణాలు, కొంత నగదు ఉన్నట్లు సదరు మహిళ తెలిపారు. తన కుటుంబంలో ఒకరు అనారోగ్యంతో ఉన్నందున, ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టడానికి తీసుకెళ్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఆటో డ్రైవర్ రాజేందర్ నిజాయితీని గుర్తించిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్. గురువారం కమీషనర్ కార్యాలయానికి పిలిపించి శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మద్దెల రాజేందర్, పడాల రాజమౌళి తో పాటు పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లాలో ‘మెటా ఫండ్’ పేరిట భారీ మోసం

## - నలుగురు నిందితులు అరెస్ట్

## - కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపిఎస్

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ జిల్లాలో ‘మెటా ఫండ్’ అనే నకిలీ ఆన్‌లైన్ ట్రేడింగ్ కంపెనీ పేరుతో ప్రజలను మోసగించిన కేసులో నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.హైదరాబాద్‌కు చెందిన వరాల లోకేశ్వర్ రావు అనే వ్యక్తి, మెటా ఫండ్ పేరుతో ఆన్‌లైన్ ట్రెండింగ్ లో డబ్బులు పెడితే మూడు రెట్లు లాభం వస్తుందని ప్రజలను నమ్మబలికాడు. అతడితో చేతులు కలిపి కరీంనగర్‌కు చెందిన బూర శ్రీధర్, తులసి ప్రకాష్, దాసరి రమేష్, దాసరి రాజు ఈ మోసంలో భాగస్వా ములయ్యారు. వీరంతా కలిసి 8 మంది బాధితుల నుండి సుమారు ?54,65,000/- (యాభై నాలుగు లక్షల అరవై ఐదు వేల రూపాయలు) వసూలు చేశారు. సేకరించిన డబ్బును తమ స్థానిక శ్రీ రామ టింబర్ డిపోలో తీసుకొని, బాధితులకు నకిలీ ఐడీలను సృష్టించి మోసం చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపిన క్రమంలో, కరీంనగర్ పోలీసులు కరీంనగర్ కు చెందిన నిందితులు బూర శ్రీధర్ (55), తులసి ప్రకాష్ (56), దాసరి రమేష్ (59), మరియు దాసరి రాజు (39) లను అరెస్ట్ చేసి కోర్టు ఉత్తర్వుల మేరకు జైలుకు తరలించారు.ఈ మోసానికి ప్రధాన సూత్రధారి అయిన వరాల లోకేశ్వర్ రావు ఇంకా పరారీలో ఉన్నాడు. అతన్ని త్వరలో పట్టుకొని బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ తెలియజేసింది.సాధారణ ప్రజలు ఇటువంటి ‘మూడు రెట్లు లాభం’ , ఇన్వెస్ట్మెంట్ స్కీములు, నకిలీ ఆన్లైన్ ట్రేడింగ్ వంటి మోసపూరిత పథకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ కేసును ఛేదించి నిందితులను పట్టుకొనుటలో కృషి చేసిన సీసీఎస్ ఇన్స్పెక్టర్ ఆర్ .ప్రకాష్, ఎస్సైలు తోట తిరుపతి, నేరేళ్ళ రమేష్, హెడ్ కానిస్టేబుల్ హసన్, కానిస్టేబుల్ అనిల్, ఖలీఫా లను పోలీసు కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.




# సింగరేణి కార్మికుల సమస్యలపై దృష్టి సారించాలి

**- ఏ కార్మికుడికి సమస్య వచ్చిన ముందుండి పోరాడాలి - ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్**

**సూర్య-గోదావరిఖని:**
సింగరేణి కాలరీస్ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి పూర్తిస్థాయిలో కృషి చేయాలని ఐఎన్ టీయుసి అనుబంధ కోల్ మైన్స్ లేబర్ యూనియన్ సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ చెప్పారు. ఈ మేరకు గురువారం సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ కు సంబంధించిన కీలక సమావేశం హైదరాబాదులో జరిగింది. ఈ సమావేశంలో సింగరేణిలో ఐఎన్ టీయుసీ ని ఇంకా బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల పట్ల యాజమాన్యం అవలంబిస్తున్న మొండి



వైఖరినిఎప్పటికప్పుడు ఎండగడుతూ కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు చేయాలని సూచించారు. అదేవిధంగా లాభాల వాటా, కాంట్రాక్టు కార్మికుల బోనస్, పెర్క్స్ పై ఐటీ మాఫీ వంటి అంశాలను సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి కార్మికులకు లాభం జరిగే విధంగా కృషి చేయాలని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న మెడికల్ బోర్డు, మారుపేర్ల మార్పు, డిస్మిస్ కార్మికుల సమస్యలు, విజిలెన్స్ సమస్యలు, క్యాడర్ స్కీమ్ అమలు వంటి అంశాలను రాబోయే జెసిసిసి సమావేశంలో చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఇంకా ఈ సమావేశంలో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు ఎస్.నరసింహ రెడ్డి, పి.ధర్మపురి, కాంపెల్లి సమ్మయ్య, త్యాగరాజన్, జెట్టి శంకర్ రావు, జనరల్ సెక్రటరీలు వికాస్ కుమార్ యాదవ్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్, మహిళా ఐఎన్‌టీయూసీ అధ్యక్షురాలు శ్రీమతి శేష రత్నం,యువజన ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు రాజు, కాంట్రాక్టు కార్మికుల సంఘం నాయకులు వాడేపల్లి దాస్ తదితరులతో పాటు అన్ని ఏరియాలో ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





## రెండు సార్లు ప్రారంభమైన గ్రామ 'పంచాయతీ'

**సూర్య మల్లాపూర్**
ఒకే గ్రామపంచాయతి భవనాన్ని ఉదయం ఒకరు, మధ్యాహ్నం మరొకరు ప్రారంభించిన సంఘటన చర్చనీయాంశంగా మారింది. మండలంలోని సిరిపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతి కార్యాలయాన్ని గురువారం ఉదయం సిరిపూర్ ప్యాక్స్ చైర్మన్ బద్దం అంజిరెడ్డి ప్రారంభించగా మధ్యాహ్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడపుల పుష్పలత ప్రారంభించడం మండల వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. గ్రామ పంచాయతీ ప్రారంభంలోనే పలు రకాల చర్చకు దారితీయడంతో వర్గ పోరు మొదలైందని కార్యకర్తలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

## నూతన రోడ్లను నిర్మిస్తాం.

**- గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హామీ.**

**సూర్య జగిత్యాల**
జగిత్యాల రూరల్ మండలం చల్గల్ లో రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆ గ్రామ ప్రజలు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ వినతి



పత్రం అందించారు. గురువారం ఎమ్మెల్యేను కలిసి గ్రామం లోని ఏవన్ చికెన్ సెంటర్ నుండి ముదిగంపల్లి ఎస్సీ కాలనీ ,మహా లక్ష్మి ఆలయం వరకు రోడ్డు పాడై ప్రజ లకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి రెడ్డి సంఘం వద్ద వరదలకు రోడ్డు తెగిపోగా అట్టి రోడ్డును బాగు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులను అంచనాలు రూపొందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో చల్గల్ గ్రామ ప్రజలు,కుల సంఘాలు సభ్యులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**- రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా**

**సూర్య జూలపల్లి**
పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝూఅన్నారు.జూలపల్లి పోలీస్ స్టేషన్‌ను గురువారం వార్షిక తనిఖీల్లో భాగంగా కార్యాలయంలోని రికార్డులు, సిబ్బంది విధులు



వివరాలు,పెండింగ్ కేసులు తదితర అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేర నియంత్రణ కోసం పటిష్ట చర్యలు చేపట్టాలని,ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తిస్తూ సమస్యలను శ్రద్ధగా విని చట్ట పరంగా విచారణ చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని కేసులను త్వరితగ తంగా చేదించాలన్నారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, రికార్డులను సక్రమ పద్ధతిలో నిర్వహిస్తున్న ఎస్సై సనత్ కుమార్,పోలీస్ సిబ్బందిని ప్రశంసించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో కొబ్బరి మొక్క నాటి నీరు పోశారు.ఆయన వెంట పెద్దపల్లి డిసిపి కరుణాకర్, పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ,సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి ఉన్నారు

## విద్య సమస్యలు పరిష్కరించాలంటూ ఏబీవీపీ కలెక్టరేట్ వద్ద ధర్నా

**సూర్య సిరిసిల్ల టౌన్**
సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.విద్యారంగ సమస్యలు పరిష్కరించాలం టూ ఏబీవీపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి,కలెక్టరేట్ కార్యాలయం ముట్టడికి ప్రయత్నించగా ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది.ఈ క్రమంలో పోలీసులకు ఏబీవీపీ నాయకులకు మధ్య వాగ్వివాదం ఏర్పడింది.దాంతో ఏబీవీపీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మద్యానికి మంత్రి ఉన్నాడు..విద్యా శాఖకు మంత్రి లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రజా పాలన,ఇందిరమ్మ రాజ్యం పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు.ప్రభుత్వ పాఠశాలలు బర్ల కొట్టాలకన్నా హీనంగా ఉన్నాయని,ప్రభుత్వం వెంటనే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, లేనియెడల ముఖ్యమంత్రితో సహా ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులను అడ్డుకుంటామని హెచ్చరించారు.







## ఉమ్మడి సారంగాపూర్ మెడికల్ నూతన అధ్యక్షులు మామిడిపల్లి రాజలింగం

**సూర్య బీర్పూర్**
బీర్పూర్ మండల కేంద్రంలో గురువారం రోజున బీర్పూర్ సారంగాపూర్ మండలం డ్రాగిస్ట్ అండ్ కెమిస్ట్ వారి సమావేశం బీర్పూర్ శ్రీ లక్ష్మీనరసి హస్వామి వారి గుట్ట కింద ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో సభ్యులందరం కలిసి ఎలక్షన్ ఏర్పాటు చేసుకొని అధ్యక్షులు మామిడ పల్లి రాజలింగం, ప్రధాన కార్యదర్శి కనకం ఆగస్టు కోశాధికారి ఎర్ర శ్రీహరి ఉపాధ్యక్షులు చెట్ల శేఖర్ లను అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో సభ్యులు కాసం మల్లేశం చంద్రశేఖర్ శనిగారపు రాజేష్ , మహేందర్ రంజిత్ దేవేందర్ మల్లేశం జ్ఞానేశ్వర్ గంగాధర్ గంగారం తదితరులు ఉన్నారు

## కళాకారుల సమస్యలను పరిష్కరించాలని గద్దర్ కూతురికి వినతి

**సూర్య సెంటినరీ కాలనీ**
తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్, ప్రజా యుద్ధ నౌక గద్దర్ కూతురు వెన్నెల ను టీఎస్ఎస్ కళాకారుడు, బేగంపేట మాజీ సర్పంచ్ కొండ్ర వెంకన్న గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి పూల బోకే అందించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పడుతున్న కష్టాల గురించి వివరించారు. కళాకారులకు సకాలంలో జీతాలు



అందేలా చూడాలని, కళాకారులకు హెల్త్ కార్డులు, బస్ పాసులు, కళాకారులు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేయడానికి సౌండ్ తో కూడిన వాహనాలు సమకూర్చాలని, జిల్లా హెడ్ క్వార్టర్ లో కళాకారులు కాలనీ నిర్మించాలని, పలు అంశాల పైన చర్చించి, సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన రైతన్నలు

**- తిమ్మాపూర్ లో రైతుల ఆందోళన**

**సూర్య ఎల్లారెడ్డిపేట**
యూరియా కోసం రైతులు రోడ్డెక్కిన సంఘటన ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ లో చోటు చేసుకుంది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తాము



వేసిన వరి పంటకు యూరియా వేయకపోవడం వలన పంట నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కోసం నెల రోజుల నుండి ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం స్పందించడం లేదని పేర్కొంటున్నారు. సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారిపై తిమ్మాపూర్ గ్రామానికి చెందిన రైతులు వాహనాలను ఆపివేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు.

## గంజాయి విక్రయిస్తున్న బీహార్ యువకుడు అరెస్ట్

**- కరీంనగర్ రూరల్ పోలీసులు**

**సూర్య కరీంనగర్**
కరీంనగర్ రూరల్ పోలీసులు నిషేధిత గంజాయి అమ్ముతున్న బీహార్‌కు చెందిన దీపక్ కుమార్ ముక్తియాను అరెస్ట్ చేశారు. మొగ్దుంపూర్ బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా కనిపించిన నిందితుడిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 1120 గ్రాముల గంజాయి, రూ.5,600 నగదు, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.నిందితుడు గత కొంతకాలంగా బీహార్ నుండి గంజాయి తెచ్చి తెలంగాణలో విద్యార్థులు, లారీ డ్రైవర్లకు విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచి జైలుకు పంపినట్లు పోలీసులు తెలిపారు.ఇకపై గంజాయి విక్రయించేవారిపై కఠిన చర్యలు, షీట్లు ఓపెన్ చేస్తామని రూరల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. యువత మత్తుకు బానిసలై జీవితాలు నాశనం చేసుకోవద్దని, గంజాయి ఆరోగ్యానికి ప్రమాదకరమని ఆయన సూచించారు.

## ఆర్ ఐ తిరుపతి కి వినతి పత్రం అందజేసిన అంబేద్కర్ సంఘ నాయకులు

**సూర్య మల్యాల**
మల్యాల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో అంగన్వాడి నూతన భవనం నిర్మాణం చేపట్టాలని బుధవారం అంబేద్కర్ సంఘ నాయకులు మండల కేంద్రం తాహసిల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ తిరుపతికి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో అంగన్వాడి కేంద్రం అద్దె భవనంలో కొనసాగుతుందని అన్నారు నూతన భవనాన్ని నిర్మించాలని వినతి పత్రంలో పేర్కొన్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు మల్యాల గణేష్ గుడిసె రవి మల్యాల అశోక్ గుడి అంజయ్య హనుమయ్య కొండయ్య అంజయ్య లక్ష్మణ్ మల్యాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు

**సూర్య, సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల జిల్లాలో సుమారు రెండు లక్షల మంది బీడీ కార్మికులున్నారని,రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 4000 రూపాయల పెన్షన్ అర్హులైన బీడీ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లలో పారదర్శకతను అమలు చేయాలని,అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు.సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ వద్ద సీపీఎంజిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు.సిపిఎం జిల్లా కార్యదర్శి మూశం రమేష్ ధర్నాకు అధ్యక్షత వహించారు. వందలాదిగా తరలివచ్చిన బీడీ కార్మికుల పేదలనుద్దేశించి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ సుమారు రెండు లక్షల మంది ఉన్న బీడీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం విస్మరిస్తుందన్నారు.కేవలం 85 వేల మందికి పిఎఫ్ ఉండటంతో 2000 రూపాయల పింఛన్ అందుతుంది సుమారు ఒక లక్ష మంది బీడీ కార్మికులు ఏ పెన్షన్ కు నోచుకోవటం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 2000 రూపాయల నుండి 4000రూ.లకు పెంచుతామన్న మాట నీటి మూటగా మారిందన్నారు.జిల్లాలో బీడీ కార్మికులను యజమానులు వివిధ రూపాల్లో సుమారు నెలకు 1000రూ.ల చొప్పున బీడీ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని తక్షణమే జిల్లా కలెక్టర్ కార్మిక శాఖ అధికారి,బీడీ కార్మిక యూనియన్లతో చర్చలు జరిపి బీడీ కార్మికుల శ్రమ దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు.



జిల్లాలో సుమారు 35 వేల మంది నిరుపేదలు ఇండ్లు,ఇండ్ల స్థలాలకు అర్హులుగా ఉన్నారని, ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇండ్లు కేటాయించింద న్నారు.అది ఇందిరమ్మ కమిటీల ముసుగులో కాంగ్రెస్ కార్యకర్తలకు వరంగా అందిస్తున్నారని చెప్పారు.గ్రామ సభలు పెట్టి అధికారుల సమక్షంలో రాజకీయాలకతీతంగా పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందట్లేదని, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక మొరం,రాయి వంటి మెటీరియల్ సకాలంలో అందటం లేదని,ఇండ్ల నిర్మాణాలన్నీ అసంపూర్తిగా నత్తనడకగా కొన సాగుతున్నాయని విమర్శించా రు.జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఉన్న స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.గతంలో సిపిఎం పోరాట ఫలితంగా మండపల్లి లోని కేసీఆర్ నగర్ లో 1200 మంది పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు దక్కాయని,వాళ్లకు గూడు దొరికిందే ఉపాధి దొరకటం లేదన్నారు.కనీస సౌకర్యాలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా కలెక్టర్ తక్షణమే కెసిఆర్ కాలనీలో పర్యటించి పేదల మౌలిక సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు.జిల్లాలో యూరియా కొరత ఏర్పడడంతో రైతాంగ రోడ్ల మీదకి వచ్చి ఆందోళన చెందుతున్నారని,యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు. రాష్ట్రం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర బిజెపి ఎంపీలు ఎందుకు రాష్ట్రానికి కావలసిన యూరియా రాబట్టడం లేదని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు సరైన సహకారం అందించట్లేదని విమర్శించారు అర్హులైన పేదల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిరంతరం ప్రజా ఉద్యమాలు చేపడుతుందని చెప్పారు.జిల్లా కార్మిక శాఖాధికారి ధర్నా వద్దకు వచ్చి పేదల వినతి పత్రం తీసుకొని కార్మిక యూనియన్లతో చర్చలు జరిపి బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూశం రమేష్,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, జవ్వాజి విమల,కోడం రమణ,మల్లారపు వరుణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య, ఎరవెల్లి నాగరాజు,సూరం పద్మ,గురిజాల శ్రీధర్ ముక్తి కాంత అశోక్,అన్నల్ దాస్ గణేష్,శ్రీరాముల రమేష్ చంద్ర ,వివిధ ప్రజాసంఘాల నాయకులు మిట్టపల్లి రాజమౌళి, బీడీకార్మికుల పేదలు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరాలో నిర్లక్ష్యం ఖండిస్తూ రైతుల ఆందోళన

**- సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన**
**- జిల్లా కమిటీ సభ్యుడు ఎరవెల్లి నాగరాజు**

**సూర్య, కోనరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండ లం సుద్దాల గ్రామం లోని ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం గోదాంలో గత వారం రోజులుగా 270 యూరియా బస్తాలు నిల్వ ఉన్నప్పటికీ రైతులకు సరఫరా చేయక పోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో రైతులు ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఎరవెల్లి నాగరాజు మాట్లాడుతూ.. రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం, అధికా రులు నిర్లక్ష్య ధోరణి మానడం లేదని తెలిపారు. గోదాంలో బస్తాలు ఉన్నా పంపిణీ చేయకపోవడం అన్యాయమని మండిపడ్డారు. వెంటనే రైతులకు యూరియా అందించక పోతే సొసైటీ తాళాలు పగలగొట్టి నేరుగా రైతులకు సరఫరా చేస్తామని హెచ్చరించారు.వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు సరిపడా యూరియా దొరకక దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు యూరియా సరఫరాలో పూర్తిగా విఫలమైందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతుల తరఫున బలమైన పోరాటం చేయకపోవడం ఖండనీయమన్నారు. వెంటనే రైతులకు అవసరమైన యూరియా అందించాలని, లేకపోతే గ్రామ స్థాయి నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాసం సురేష్, రైతులు అనుముల లచ్చయ్య, వీరయ్య, భద్రయ్య, రాములు, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## మోధీ కానుకగా పదో తరగతి విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ

**- బండి సంజయ్ బర్త్ డే సందర్భంగా సైకిళ్లు పంపిణీ చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి**

**సూర్య, గంభీరావుపేట**



మోదీ కానుకగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ విద్యాలయ ప్రాంగణంలో బాలుర బాలికల ఉర్దూ మీడియం పాఠశాలలోని 111 మంది పదవ తరగతి విద్యార్థులకు గురువారం సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి హాజరై మాట్లాడారు. సి ఎస్ ఆర్ నిధులతో మోదీ కానుకగా ఈ సైకిళ్లను విద్యార్థులకు అందజేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు భవిష్యత్తులో మంచి స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు పదవ తరగతి మైలురాయన్నారు. పదవ తరగతి విద్యార్థులు స్పెషల్ క్లాసులకు హాజరు కావాల్సి ఉంటుంది కాబట్టి ఈ సైకిల్ ఎంతో ఉపయోగపడతాయని, దూర ప్రాంత గ్రామాల విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేయాలని బండి సంజయ్ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, బాలుర బాలికల ఉర్దూ మీడియం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పద్మ,దేవయ్య, బిజెపి జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ, గడ్డమీది ప్రసాద్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు తొట్ల మల్లేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ నాయకులు గంట అశోక్ పత్తి స్వామి రాజ్ రాజేందర్ రెడ్డి లక్ష్మం పురం రాజు గౌడ్ కిషన్ గౌడ్ సత్యనారాయణ రాజిరెడ్డి నాగరాజ్ కృష్ణ కాంత్ యాదవ్ వాజీ దుస్సేన్ నర్సింలు శ్రవణ్ యాదవ్ దేవేందర్ రాకేష్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా ఉన్న గృహాలు కూల్చివేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 విస్తరణ ప్రాజెక్ట్ లో రోడ్డుకు అడ్డంగా ఉన్న పలు గృహాలను పోలీస్, ఎస్ అండ్ పిసి బందోబస్తు మధ్య గురువారం కూల్చివేశారు. లద్నాపూర్ ప్రాంతంలో పెద్దపల్లి-మంథని ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డు మరలింపుకు ఇవి అడ్డం ఉన్నాయని, ఈ కట్టడాలు తొలగించారు. రామగిరి తహసీల్దార్ పి.సుమన్ ఆదేశాలతో ఆర్ఐ కె.మహేష్ పంచనామా నిర్వహించారు. ఈ మేరకు జీఎం నరేంద్ర సుధాకర రావు ఆదేశాలతో



కూల్చివేత కార్యక్రమంలో ఎస్వోటు జీఎం ఏ.ఎం.రావు మోహన్, ఎస్టేట్ ఆఫీసర్ కనవేన ఐలయ్య, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబిరుద్దీన్, డిప్యూటీ మేనేజర్ కోల శ్రీనివాస్, జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ మణిదీప్ రెడ్డి పాల్గొన్నారు.

## అంబేద్కర్ నగర్ (ఎస్సీ కాలనీ)కి అర్బన్ ఫీడర్ ఏర్పాటు చేయాలి

**- సెస్ ఏఈ, సెస్ డైరెక్టర్ కి వినతి పత్రం అందజేత**

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి అంబేద్కర్ నగర్ (ఎస్సీ కాలనీ)కి అర్బన్ ఫీడర్ 24 గంటల కరెంట్ అందించాలని అంబేద్కర్ యువజన సంఘం గర్జనపల్లి శాఖ ఆధ్వర్యంలో గురువారం సెస్ ఏఈ రమేష్ను కలిసి సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంకు అదేవిధంగా ఇంటి అవసరాలకు ఒకే కరెంట్ వాడటం మూలంగా అనేక రకాల ఇబ్బందులు అవుతూ నిత్యం కరెంట్ కి అంతరాయం కలుగుతుంది. అని కావున మాకు అర్బన్ ఫీడర్ ఏర్పాటు చేయాలని సంఘం సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్, ఉపాధ్యక్షులు గజ్జెల రెడ్డి, ప్రధాన కార్యదర్శి దావ పోచయ్య, సభ్యులు దోమకొండ భూమరాజు, గజ్జెల భూమరాజు, లింగంపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంట పొలాలను వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం సందర్శన

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని ముస్కానీపేట, గాలిపల్లి గ్రామాల్లోని ఇరువురి మొక్కజొన్న పంట పొలాలను గురువారం వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం పర్యటించి సందర్శించింది.మొక్కజొన్న పరిశోధన స్థానం, హైదరాబాద్ తెలంగాణా రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల బృందం రైతుల పొలాలని సందర్శించి పంటల గురించి రైతుల ద్వారా అడిగి తెలుసుకుని ప్రస్తుతం మొక్కజొన్న పంట సాగులో రైతుల సమస్యలను తెలుసుకొని నివృత్తి చేయటం జరిగింది.ముఖ్యంగా కత్తెర పురుగు నివారణకు క్లోరాంత్రానిప్రోల్ 0.3 మి.లీ. ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని,అదే విధంగా నత్రజని, పొటాష్ ఎరువులని సిఫారసు మేరకు తప్పకుండా పూతదశలో కూడా వేసుకొని అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో మొక్కజొన్న పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డా. సుశీల, డా. భద్రూ, డా. అనూష, డా. శ్రావణి, జిల్లా తెలంగాణా రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ డా. హరి కృష్ణ, ఏవో సురేష్ రెడ్డి,ఏఈఓ గంగ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రెస్క్యూ స్టేషన్‌లో ఆకట్టుకున్న సాంస్కృతిక పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ 8వ కాలనీ లోని రెస్క్యూ స్టేషన్ లో నిర్వహిస్తున్న 54 వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలు గురువారం ముగిసాయి. ఈ సందర్భంగా అతిథులను రాచమర్యాదలతో సాంస్కృతిక పోటీలతో వేదిక వరకు తీసుకువెళ్లారు. 8వ కాలనీ లోని చౌరస్తాలో ఒగ్గు కళాకారులు చేసిన నృత్యాలు, విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

## రాష్ట్ర స్థాయి టిఎల్ఎంకు రామగిరి ఉపాధ్యాయుల ఎంపిక

**సూర్య, సెంటినరీ కాలనీ**

రాష్ట్ర స్థాయి టీచర్ లెర్నింగ్ మెథడ్ (టిఎల్ఎం)కు రామగిరి మండలం నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. గురువారం పెద్దపల్లి జిల్లాలో 140 మంది ఉపాధ్యాయులను టిఎల్ఎం ను ప్రదర్శించారు. వారిలో 8 మందిని రాష్ట్ర స్థాయి కి సెలెక్ట్ చేశారు. రామగిరి మండలం నుండి పన్నూరు ఎంపిపిఎస్ పాఠశాల నుండి గణితం ఉపాధ్యాయురాలు కందునూరి కవిత, వెంకట్రావుపల్లె ఎంపిపిఎస్ పాఠశాల నుండి మయూర్ ఆలం ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. వారిని పెద్దపల్లి జిల్లా డీఈఓ మాధవి, రామగిరి మండల విద్యాధికారి ఎనగందుల కొమురయ్య అభినందించారు.

